నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
ఫోన్ నెం 70
శ్రీవిజయ రైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 322

ఆంధ్రపత్రిక

FOUNDER DESOPHARAKA K. NAGESWARA RAO

తేదీ 28-2-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

మన్నికకు ప్రసిద్ధిగాంచిన
లలిత బత్తీలు
N.K. SUBBIAH SETTY & SONS
"KOKILA BUILDING" ..... BANGALORE-2.
6P

30\640

రైళ్లలో కొన్ని రకాల సామగ్రిపై రవాణా రేట్ల తగ్గింపు: మంత్రి ప్రకటన

ఎగుమతుల అభివృద్ధికి తోడ్పాటు: సాలీనా రాబడి 2½ కోట్లు తగ్గుదల

వేరుశనగనూనె. కుట్టుమెషిన్లు, డీసెల్ ఇంజన్లు. వనస్పతి. ముడిఇనుము మొదలైన వాటికి రాహితీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 :

ఎగుమతులకు ఉద్దేశించిన వస్తువులలో మరికొన్నింటికి రైల్వే రవాణా ఛార్జీల విషయంలో మినహాయింపులకు వీలు కలుగజేస్తూ రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడొక ప్రకటనచేశారు.

ముడి మాంగనీస్‌కు అధికసౌకర్యం ఇందుమూలంగా చేకూరుతున్నది; ఇతర సరకులకు నూటికి 25 వంతులనుంచి 50 వంతులవరకు మినహాయింపు లభించింది.

కొత్తగా ఈ సౌకర్యం పొందిన పదార్థాలివి: వేరుశనగ నూనె, వనస్పతి, మాలువనూనె, ఇనుము కాస్టింగులు, డబ్బాలు, ఉక్కుగొట్టాలు, ఎలక్ట్రిక్ ఫ్యానులు, నూనె మిల్లు రోలు ప్రత్యేక సామగ్రి, డీసెల్ ఇంజన్లు, ఎండు ఉప్పు చేపలు, కుట్టుయంత్రాలు, టైనికిక్కు, వాటి విడిభాగాలు, ఉక్కుట్రంకు పెట్టెలు, ఉక్కుఫర్నిచర్, వవర్ ఆల్కహాల్, ఫెర్రోమాంగనీస్, ఫెర్రోసిలికాన్, కాస్టబరన్ పైప్స్.

ఈ మినహాయింపులవల్ల రైల్వేలకు ఆదాయం ఏటా రెండున్నర కోట్ల రూపాయలు తగ్గగలదని అంచనావేశారు.

ఈ క్రింద పేర్కొన్న 9 వస్తువులపైనా టారిఫ్ రేట్లలో 50 శాతం మురదా ఇవ్వబడుతుంది ఫెర్రో మాంగనీస్, ఫెర్రో సిలికాన్, వేరుశనగ నూనె, వనస్పతి, ఎలెక్ట్రిక్ ఫ్యాన్లు, నూనె మిల్లుమరలు, డబ్బాలు, డీసెల్ ఇంజన్లు, బోల్టులు, నట్టులు, లచెట్లు, ఈ ముదరాలు 100 కి. మీ. అంతకులోపు రవాణాకు వర్తించవు. అంతకు పైచిలుకు దూరపు రవాణాల సందర్భంలో కనీసం రేటు, 100 కి. మీ. దూరానికి వుండేటంత వుంటుంది.

రాయితీ రేట్లుపై ఇదివరలో తెలిపిన ప్రకారం 10 శాతం సర్చార్జి వుంటుంది. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ 1-నుంచి అమలులోకి వస్తాయి.

1960–61 లో ఎగుమతిచేసిన మొత్తం కన్నా, ఎన్ని కుట్టుమిషన్‌లను అధికంగా ఎగుమతి చేసినవారికి అధికంగా ఎగుమతి చేసినవారికి 50% టారిఫ్ రిబేట్ ఇస్తారు. అట్లాగే సైకిళ్లు, సైకిల్ సామానులమీద, ట్రంకుపెట్టెల మీద, వవర్ ఆల్కహాల్ మీద, స్టీలు సామానులమీదగూడా 50% టారిఫ్ రిబేటు వుంటుంది. ఈ కొత్త రాహితీలు ఈ ఏప్రిల్ 1నుంచిఅమలులోకి వస్తాయి.

భారతదేశం తనకు అవసరమైన పారిశ్రామిక ముడిపదార్థాలు, సామాగ్రులు ఎగైరాలు అమెరికాలో కొనడానికిగాను 114 కోట్ల రూపాయల అప్పును మంజూరుచేసే ఒడంబడికపై న్యూఢిల్లీలో సోమవారం సంతకాలు జరిగాయి. స్వల్పవడ్డీమీద దీర్ఘకాలంలో తెల్లించే వీర్పాటుతో ఇచ్చిన ఈ పెద్దఅప్పుకు సంబంధించిన పత్రాలమీద అమెరికారాయబారి శ్రీ గాల్‌బ్రెత్ కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా సంతకాలు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌ని, అమెరికా రాయబారి కార్యాలయంలో ఆర్థిక విభాగం అధికారి శ్రీ పి. టెల్‌లర్‌వుడ్‌ను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు!

యెమెన్ ప్రాంతంపై బ్రిటన్ దురాక్రమణ

భద్రతామండలికి, అరబ్ లీగుకూ అధ్యక్షుడు సల్లాల్ ఫిర్యాదు

కైరో, ఫిబ్రవరి 27 :

యెమెన్ ప్రాంతంపై బ్రిటన్ 'పచ్చి దురాక్రమణ' జరిపిందని యెమెన్ రిపబ్లిక్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి ఫిర్యాదుచేసింది.

సమితి సర్వప్రతినిధిసభ అధ్యక్షునికీ, అరబ్బు లీగుకూడా ఈ ఫిర్యాదును అందజేసినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ రాత్రి సనానుంచి వెల్లడించింది.

యెమెన్ రిపబ్లిక్ అధ్యక్షుడు అబ్దుల్లా అల్ సల్లాల్ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌కుకూడా పంపిన వర్తమానంలో ఈ విధంగా తెలిపారట: బ్రిటిష్ సేనలు టాంకులు, విమానాల ఆసరాతో యెమెన్‌లోని హారీబ్ ప్రాంతంలోకి వచ్చినట్లు మాకు కూడాగా తెలిసింది.

యెమెన్ ప్రాంతంమీద బ్రిటన్ ఈ విధమైన 'పచ్చి దురాక్రమణ' జరపటం మా సార్వభౌమాధికారాన్ని తృణీకరించటమే. అంతేగాక ఈ చర్య సమితి ఆశయ ప్రణాళికకు విరుద్ధమై, ప్రపంచ శాంతికి ప్రమాదం హేతువు కూడా అవుతున్నది. ఈ దురాక్రమణను వెంటనే విలవరించేందుకు శీఘ్ర చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

మా దేశంలో ప్రతి అంగుళంమేరనూ సార్వభౌమైన సకల పద్ధతులద్వారా సంరక్షించుకోవాలని మా అభిమతం. మా సార్వభౌమాధికారాన్ని రక్షించుకొనే సకల హక్కులూ మాకు గలవని మనవి.

యెమెన్ ఫిర్యాదు ఏమి సమితి ప్రధాన కార్యాలయానికి ఇంతవరకూ అందలేదనీ సమితి ప్రతినిధి ఒకరు అన్నారు.

బ్రిటన్ పరిరక్షిత ప్రాంతమైన ఏడెన్‌కూ యెమెన్‌కూ సరిహద్దునగల హారీబ్ అనే యెమెనీ గ్రామంపై మంగళవారంనాడు బ్రిటిష్ విమానాలు బాంబులు వేసినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

సావుదీ అరేబియానుంచి కొంతమంది ఆ గ్రామంలోకి జొరబడివారనీ, బ్రిటిష్ విమానాలు వారికి మద్దతుగానే ఈ చర్యకు దిగాయనీ అధ్యక్షుడు సల్లాల్ అన్నట్లు ఆ ప్రకటనలోవుంది.

యెమెన్‌పై బ్రిటన్ ఆరోపణ

యెమెన్‌సేనలే ఏడెన్ ప్రాంతంలోకివచ్చి జనవరి 29 నుంచీ అక్కడ శేబణీవేసినవనీ ఎన్ని హెచ్చరికలు చేసినా వెనక్కి వెళ్లకపోయినందువల్ల బ్రిటిష్‌సేనలు (మంగళవారంనాడు) 10 నిమిషాలసేపు వాటిపై శతఘ్నులు కాల్చినవనీ నిన్న కామన్స్‌లో వెల్లడించారు. ఈ కాల్పులు జరిగినమీదట యెమెన్ సేనలో చాలా భాగం వెనక్కి వెళ్ళిపోయిందట.

అమీర్ సేనల విజయాలు

పదభ్రష్టుడైన అమీర్ అల్‌బదర్ సేనలు పెద్దయుద్ధం తర్వాత రాజధానినగరాన్ని పశ్చిమంకున్నట్లు మెక్కారేడియో పకటించింది. ఈ యుద్ధంలో ఈజిప్టుకు చెందిన 750 మంది సైనికులు చనిపోయారట. 175 శకటాలు ధ్వంసం అయాయట.

అమీర్‌సేనలు సమ్మాదుర్గాన్ని ఆక్రమించినమ్మట అటాబా కోటమీదికి పోయి, 14 గంటలు యుద్ధంచేసినమీదట, దానినికూడా వశపర్చుకొన్నాయట, ఈ యుద్ధంలో ఈజిప్టు ఒక విమానాన్నీ, 4 టాంకులనూ, 10 శకటాలనూ కోల్పోయిందట.

పరిశీలనకు థాంట్

పనుపున బంచ్ ప్రయాణం

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 27: యెమెన్ రాజకీయ పరిస్థితిని ఖుద్దున పరిశీలించేందుకు సమితి ప్రధాన కార్యదర్శి థాంట్ పనుపున డాక్టర్ రాల్ఫ్‌బంచ్ త్వరలో నేపో అక్కడికి వెడుతున్నారు.

సమితి సహాయ కార్యదర్శులలో ఒకరైన డాక్టర్ బంచ్ సనాలో యెమెన్ ప్రభుత్వాధినేతలతో సంప్రతింపులుకూడా జరుపుతారు.

యెమెన్ ప్రభుత్వంతో సంప్రతించిన మీదటనే డాక్టర్ బంచ్‌ని అక్కడికి పంపటానికి నిర్ణయమైనట్లు సమితి ప్రకటించింది.

యెమెన్ రాజధాని సనాకి తూర్పున 120 కిలోమీటర్ల దూరానగల ముఖ్యమైన కీలకపట్టణం మారిబ్ యెమెన్ సైన్యానికి తోడ్పడుతున్న ఈజిప్టు సేన వశమైనట్లు కైరో రేడియో నిన్న ప్రకటించింది. దీనితో యెమెన్ తూర్పు పరిస్థితి యావత్తూ రిపబ్లిక్ ప్రభుత్వ అధీనంలో వున్నట్లేనని ఆ ప్రకటన చెబుతున్నది.

ఈ పట్టణం వశమైనట్లు ఇదివరకే చాలాసార్లు ప్రకటించారు కాని, తుదకు నిన్నటి ప్రకటనలో ఇంతవరకూ అది పదభ్రష్టుడైన అమీర్ ఎల్ బదర్‌సేనల వశంలో వున్నట్లు వెల్లడించారు.

5 వేల ఏళ్ళ నిద్రావస్థ నుంచి మేల్కొన్న రెండు బల్లులు

మాస్కో, ఫిబ్రవరి 26 : భూమిలో సుమారు 25 అడుగుల లోతున మంచులో దడ్డ కట్టుకునిపోయి సుమారు 5000 సంవత్సరాలు నిద్రావస్థలో ఉన్న బల్లి వంటి రెండు వెన్నెముక కల ప్రాణులను రష్యన్ భూగర్భ శాస్త్రవేత్తలు బైటికి తీయటంతో అవి మేల్కొని కొంత కాలం పాటు జీవించాయని నేడు మాస్కోరేడియో నివేదించింది.

మెలుకువ రావటంతోనే మొదటిది మా మూలుగా పరుగెత్తింది. దోమలు, ఈగలు మున్నగువాటిని భక్షించింది. నిద్ర పోయింది. ఇది మూడువారాలు జీవించింది. రెండవది అంతకన్నా తక్కువలోతులో దొరికింది. ఇది ఇంచుమించు వేసవికాలమంతా జీవించి వున్నది.

వ్యోమ యాత్రికులు వ్యోమనౌకల్లో దీర్ఘకాలం ప్రయాణంచేయవలసి వుంటుంది కావున వారి నిటువంటి నిద్రావస్థలో ఉంచితే ఎక్కువ ఆహారాన్ని, ప్రాణవాయువును వెంటతీసుకుని పోవనవరంలేదు. అదీగాక అస్థితిలో మామూలు స్థితిలో కన్నా అంటువ్యాధులను నిరోధించే శక్తి ఎక్కువగా ఉంటుంది. ధార్మికశక్తి ప్రభావంకూడా శరీరంమీద ఉండదని ఉత్తర అమెరికాకు చేయబడిన ఈ రేడియో ప్రసారం తెల్పింది.

చాలాకాలం తర్వాత ఒక్క క్రిములు మాత్రమే నిద్రావస్థనుండి మేల్కొనువన్నమ్మవని వెన్నెముకకల ప్రాణులను కాదని ఇంతకాలం భావిస్తూ వచ్చారు.

మాస్కో రేడియో ప్రసారం చేసిన ఈ వార్తను గురించి అమెరికా జంతుశాస్త్రవేత్త డా. ఫ్రాన్సిస్ బ్రాన్ నేడు సంతోషం వెలిబుచ్చారు. అంత దీర్ఘకాలం బల్లులు గడ్డకట్టుకుని ఉండటమనేది కోటికి ఒకటంటు అవకాశంఉన్న విషయమని అవి ఇటీవలనే భూమిలోనికి చేరిపుంటాయనీ తమకు తోస్తున్నదని శరీరమంతా వెంటనే గడ్డ కట్టుకునిపోతే తప్ప చిరకాలం బ్రతికి వుండటం ఉండదని ఆ విధంగా ఒకేసారి శరీరమంతా గడ్డ కట్టుకునిపోవటం పెద్ద జంతువుల్లో తప్పసాధ్యంకాదని వారన్నారు.

రాష్ట్రంలో తృతీయ ప్రణాళికాంతానికి 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

ముఖ్యమంత్రి ఆశాభావం : పారిశ్రామిక వేత్తలకు ఇచ్చిన రాయితీల పునరాలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 27

తృతీయ పంచవర్షప్రణాళిక అంతానికి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 500 మెగావాట్లకు చేరుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. నాల్గవ ప్రణాళికాంతమునకు ఇది వెయ్యి మెగావాట్లవరకు పెరగవచ్చునని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానము చెబుతూ రాష్ట్రంలో నూతనపరిశ్రమస్థాపనకు దోహదము ఇచ్చేందుకు పారిశ్రామికవేత్తలకు విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా మొదలైన విషయాలలో కొన్ని రాయితీలు ఇవ్వడానికి ప్రభుత్వము 1961లో నిర్ణయించిందనీ, అట్లాంటి రాయితీలు ఇవ్వవలసిందిగా కొన్ని పురపాలకసంఘాలకు కూడా సలహా ఇవ్వబడిందనీ ముఖ్యమంత్రి చెప్పారు. అయితే ఇంతవరకు ఈ రాయితీలు మంజూరు అయినట్లు కనిపించలేదని రాయితీలుకావాలని ఎవరూ ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లుకూడా లేదని ఆయన అన్నారు.

అనుబంధప్రశ్నలకు సమాధానము చెపుతూ కొత్తగా స్థాపించే పరిశ్రమలకు 25% నుండి 50% వరకు విద్యుత్‌సరఫరారేట్లలో రాయితీ ఇవ్వాలని 1961లో నిర్ణయించిందనీ, ఈ నిర్ణయం ఇంకా అమలుగాలేదని ముఖ్యమంత్రి అన్నారు. అదీగాక ఈ విధముగా రాయితీలు ఇవ్వగలమా లేదా అన్న సమస్య ఆలోచించవలసివుంటుందని ఆయన అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథరావు (నేడె): కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇటీవల హైదరాబాద్‌లో ఒక సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కొరతవలన కొత్తపరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడములేదన్నారు. ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికివచ్చిందా?

ముఖ్యమంత్రి : శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయమై నాతో చెప్పారు. ఈ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి లభించదనే భయాన్ని కొందరు పారిశ్రామికవేత్తలు వెల్లడించినట్లు ఆయన నాతో అన్నారు. అట్లాంటి భయాందోళన అనవసరమని, పరిశ్రమలకు కావలసిన విద్యుచ్ఛక్తి సరఫరాచేస్తామని నేను శ్రీ సుబ్రహ్మణ్యంతో చెప్పాను. అంతేకాదు. అనతికాలములో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంపొందింపజేయటానికికూడా చర్యలు తీసుకుంటున్నాను. రెండేళ్లలో నీలేరుప్రాజెక్టు పూర్తి అవుతుంది. కొత్తగూడెంలో ప్రపంచ బ్యాంకు సహాయంతో 120 మెగావాట్ల థర్మల్ కేంద్రము నెలకొల్పబడుతుంది. హైదరాబాద్‌లో రెండు గాస్ టర్బయిన్ జనరేటర్లను త్వరలో స్థాపించబోతున్నారు. వీటన్నింటివలన మూడవ పంచవర్ష ప్రణాళికాంతమునకు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వుత్పత్తి 500 మెగావాట్లు అవుతుందని ఆశిస్తున్నాము."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (కాంగ్రెసు): ఈనెల 20 వ ఢిల్లీలో మైసూరు పార్లమెంటు సభ్యులను కలుసుకున్నాను. ఎవరికీ పోనికరమునగానట్టి ప్రాజెక్టులు ప్రాజెక్టులకు అభ్యంతరము మంచిదిగాదని వారికి చెప్పాను అని కేవలం విద్యుత్ పథకము. మంజూరు అయితీరుతుంది. ఈనాడు కావలసినదంతా ఇరుగు పొరుగువారి మంచితనము, సుహృద్భావము. అందుకు నేను కృషిచేస్తున్నాను కూడా. ఊరికే కేంద్రాన్ని నిందించి ప్రయోజనములేదు. అనవసరమైన రభస మంచిదిగాదు. "అందరు తప్పుచేశారు. మనమే ఒప్పుచేస్తున్నాము" అనుకోవడము కూడా న్యాయముకాదు. ఒక్క చెయ్యి ఊపితే శబ్దమురాదు. రెండుచేతులు కలిస్తేనే శబ్దము వస్తుంది."

శ్రీ నిత్యేశ్వరరావు (కాంగ్రెసు): ఒక్కచెయ్యి ఉపితే శబ్దము రాదని ముఖ్యమంత్రి అంటున్నారు. కాని పరిశ్రమల విషయంగాని, విద్యుచ్ఛక్తి విషయంగాని, ఏ విషయం చూచినా మన పరిస్థితి అమావాస్యలాగా వున్నది. అందువల్ల ఇదంతా చర్చించడానికి శాసనసభ రహస్య సమావేశము ఏర్పాటుచేస్తారా?

ముఖ్యమంత్రి: ఇందులో రహస్యం ఏమీ లేదు. నేను ఏదిచేసినా, చెప్పినా బహిరంగంగానే అంటున్నాను.

శ్రీ యం. రామగోపాలరెడ్డి (నేడె): రాష్ట్రం అంతటికీ ఒకే విద్యుచ్ఛక్తి ప్రసార మండలంనెలకొల్పే ప్రతిపాదన ఏమైనావుందా?

ముఖ్యమంత్రి : ఆ వున్నది. నీలేరును కొత్తగూడెంతో కలిపాలని. విజయవాడను నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్‌కు కలపాలని ప్రతిపాదన వున్నది. కాని ఈ పథకానికి రు 3 కోట్లు ఖర్చు అవుతుంది. ఇది ఎట్లా సాధించాలనేది ఆలోచనలో వున్నది.

శ్రీ వావిలాల : రెండుచేతులు కలిస్తే శబ్దము అంటున్నారు. అయితే నదీజలాల వివాదము నందర్భములో మనము అట్లా ఏమిచేశామో చెప్పగలరా ?

ముఖ్యమంత్రి : లేదు. మనము ఏ తప్పు చేయలేదు. తప్పంతా కేంద్రానిదిమైసూరు మహారాష్ట్రీయులదే, మీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. లేకపోతే నేను నూటికి నూరుపాళ్లు ఆంధ్రుడిని కాదంటారుగదా.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానము చెపుతూ ముఖ్యమంత్రి కొంచెం ఉద్రేకముతో ఇలా అన్నారు: "మనకు విశాలదృక్పథముకావాలి. పొట్లాడుకుంటూ గూర్చుంటేదేశభవిష్యత్ మనలను క్షమించదు. నర్దుబాటు దృష్టితో ప్రజలకు సాధించుకోవాలి. ఇప్పుడంటే నదుల్యులట్లు మనమైతే ఎల్లా వుండాలో ఈ బడ్జెట్ చర్చలో నా దృక్పథము వివరించడలచాను.

శ్రీ రామచంద్రరావు (కాంగ్రెసు): ఒక్కచెయ్యి ఉపితే శబ్దము రాదని ముఖ్యమంత్రి అంటున్నారు. కాని పరిశ్రమల విషయంగాని, విద్యుచ్ఛక్తి విషయంగాని, ఏ విషయం చూచినా మన పరిస్థితి అమావాస్యలాగా వున్నది. అందువల్ల ఇదంతా చర్చించడానికి శాసనసభ రహస్య సమావేశము ఏర్పాటుచేస్తారా?

ముఖ్యమంత్రి: ఇందులో రహస్యం ఏమీ లేదు. నేను ఏదిచేసినా, చెప్పినా బహిరంగంగానే అంటున్నాను.

శ్రీ యం. రామగోపాలరెడ్డి (నేడె): రాష్ట్రం అంతటికీ ఒకే విద్యుచ్ఛక్తి ప్రసార మండలంనెలకొల్పే ప్రతిపాదన ఏమైనావుందా?

ముఖ్యమంత్రి : ఆ వున్నది. నీలేరును కొత్తగూడెంతో కలిపాలని. విజయవాడను నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్‌కు కలపాలని ప్రతిపాదన వున్నది. కాని ఈ పథకానికి రు 3 కోట్లు ఖర్చు అవుతుంది. ఇది ఎట్లా సాధించాలనేది ఆలోచనలో వున్నది.

శ్రీ వావిలాల : రెండుచేతులు కలిస్తే శబ్దము అంటున్నారు. అయితే నదీజలాల వివాదము నందర్భములో మనము తప్పు ఏమిచేశామో చెప్పగలరా ?

ముఖ్యమంత్రి : లేదు. మనము ఏ తప్పు చేయలేదు. తప్పంతా కేంద్రానిదిమైసూరు మహారాష్ట్రీయులదే, మీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. లేకపోతే నేను నూటికి నూరుపాళ్లు ఆంధ్రుడిని కాదంటారుగదా.

శ్రీ రామచంద్రరావు : ఇక్కడ నెలకొల్పబడినట్లే మనము తీసుకొనవచ్చును.

ఒకసభ్యుడు : హైదరాబాద్‌కు ఉద్దేశించిన గాస్ టర్బయినులలో ఒక దానిని బెంగాల్‌కు బదిలీచేస్తున్నారని వార్త ప్రభుత్వానికి తెలిసిందా?

ముఖ్యమంత్రి : లేదు. ఈ రెండు టర్బయినులు నువేవేస్తాయి. ఈమధ్య కేంద్రమంత్రి శ్రీ పాటిల్ హైదరాబాద్ వచ్చినప్పుడు వస్తుతమున్న ఆత్యవసర పరిస్థితివలన ఈ గాస్ టర్బయినులను ఢిల్లీలో కొన్నాళ్లు అట్టిపెట్టుకో వచ్చునా అని నన్ను అడిగారు. నేనుఅదిసాధ్యము కాదనీ, ఇక్కడ విద్యుచ్ఛక్తి లేక మేము చాలా ఇబ్బందిపడుతున్నామనీ అన్నాను. త్వరలోనే ఈ రెండు టర్బయినులు హైదరాబాద్‌లో వెలకొల్పబడుతాయి.

ఈ ఒక్క ప్రశ్నపై సభవారు దాదాపు అరగంటకాలము తీసుకున్నారు. ముఖ్యమంత్రి సమాధానము బహుశా సభ్యులకు పూర్తి సంతృప్తి ఇవ్వలేదేమో, మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సభ్యులు ఆయత్తులుకాగా, సభాపతి ఇప్పటికే అరగంట ఒక్క ప్రశ్నపై వెచ్చించడము జరిగింది అంటూ తరువాత ప్రశ్నకు వెళ్ళారు.

భారత్ నిపుణులకు శిక్షణ సౌకర్యాలు

నివేదిక ప్రకటన ఆలస్యం కావచ్చని రాజ్యసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 27 :

అమెరికా, కామన్‌వెల్తు రాజ్యాల విమాన నిపుణుల సమిష్టి బృందం తమ నివేదికను ముందు తమ తమ ప్రభుత్వాలకు అందజేస్తారని, అందువల్ల వారి నివేదికాంశాలు తెలిసేవరకు కొంతకాలం పట్టవచ్చునని రక్షణమంత్రి శ్రీ చవన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ నిరేన్‌ఘోష్ ప్రశ్నకు సమాధానమిస్తూ పత్రికలలో ఆబృందం అభిప్రాయాలు వడివారగ్గల యథార్థాన్నిగూర్చి తాను ఏమీ చెప్పలేనిగూడా రక్షణమంత్రి విశదంచేశారు.

"ఆ బృందం మన అభ్యర్థనను పురస్కరించుకునే బృందంవచ్చింది. వారు వారి ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారు. ఆ ప్రభుత్వాలు ఆ నివేదికాంశాలను మనకు తెలియజేయవచ్చు. అంతేగాని ఆ బృందమేమనకు నివేదిక అందజేస్తుందని అనుకోను"అన్నారు.

శ్రీ భవన్ ఇంకా ఇట్లా చెప్పారు. ఈ ఉద్రిక్తతలో చర్చలో మనసేనలకు వైమానిక రక్షణకు సంబంధించి మాట్లాడడము. ఈ విషయం చాలాముఖ్యమైనది. మన సాంకేతికులకు, మన మనుష్యులకు ఈశిక్షణ ఇప్పించాలని కోరాము.

"ఈ బృందానికి ప్రత్యేకనివారణాంశాలంటూ ఏమీలేవు. అట్లా విచారణాంశాలను నిర్ణయించే అవకాశమేలేదు. ఆ బృందం ఆగూ ప్రభుత్వాలు వరుగా వచ్చింది.

అందువల్ల ఆ ప్రభుత్వాలు చెప్పినవిధంగా అది పరిశీలన చేసివుంటుంది."

"ఏదేశనీతి మారదు"

చౌ స్పష్టీకరణ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 27 : చైనా తన విదేశాంగ విధానంలో పూర్వపుకూర్మాన్నే అనుసరింపగలదని ప్రధాని చౌఎన్‌లై చెప్పినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

అఖిలచైనా వ్యవసాయ, విజ్ఞానశాస్త్ర మహాసభ, చైనా ప్రజాసైన్యం రాజకీయమహాసభ ఒక్కటిగా పెకింగ్‌లో జరిగింది. అందులో శ్రీ చౌ ప్రసంగిస్తూ అనేక వాగ్వాదాలను దృష్టిలో పెట్టుకొంటే చైనా అనుసరిస్తున్న విధానమే సమంజసమని సుబోధకం కాకమానదన్నారు.

గత శనివారంనాడు సోవియట్ రాయబారి శ్రీ ఎస్. వి. చెర్వోనెంకో, చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావోసేటుంగ్ సంప్రతింపులు జరిపారు. వీటిదృష్ట్యా చౌ ప్రకటనకు మిక్కిలి ప్రాధాన్యం కలదని పరిశీలకులు అంటున్నారు

రక్షణకు అప్పునివ్వండి,

రక్షణ డిపాజిటు పత్రాలలో మదుపు పెట్టండి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27; నీఫా లో పోరాటం విషయమై ఇంకా పరిశీలన సాగుతునే వున్న రక్షణమంత్రి శ్రీ చవన్ శ్రీ వాజపేయి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ముఖ్యమంత్రి ఇట్లా ఇలా చెప్పారు: "నేను శ్రీ శామువేల్ వాయిక్ (కాంగ్రెసు):

భారత బ్యాంకులకు తగిన పరిహారం

బర్మా ఇస్తుందని మొరార్జీ ఆకాంక్ష : బ్యాంకుల జాతీయంపై ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

బర్మాలో జాతీయం చేయబడిన బ్యాంకులలో భారతదేశానికి తాలూకు బ్యాంకుల విషయంలో సవ్యము, సహేతుకము అయిన పద్ధతిని అవలంబించి, ఆ బ్యాంకులవారికి సంతృప్తికరంగా వుండేవిధంగా పరిహారము మొదలైన సమస్యలను బర్మా ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న ఆశను అభివ్యక్తంచేస్తూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు.

బర్మాలో బ్యాంకులను జాతీయం చేయడంవల్ల అక్కడవున్న భారతీయ బ్యాంకులకు సంప్రాప్తం కాగల పరిణామాలను గురించి ఆయన ఈ సందర్భంలో వివరించారు. బర్మాలోని భారత బ్యాంకులు భారతదేశానికి తిప్పివంపగల పెట్టుబడి అట్టే వుండకపోవచ్చునని చెప్పారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు. బర్మాలో ఇప్పుడు బ్యాంకులను ఎందుకు జాతీయం చేయవలసివచ్చిందో, ఆ కారణాలలోకి పోవడం అనవసరం; హర్షణీయంగూడాకాదు. మన అనుక్తి అంతా మనదేశం తాలూకు బ్యాంకులను గురించే. ఆ బ్యాంకుల అస్థులను జాగ్రత్తగాను, క్రమంగాను జాతీయ యాజమాన్యవర్గానికి అప్పగించి, వాటికి తగు పరిహారాన్ని రాబట్టడం ఎట్లాగూ అన్న విషయాన్ని గురించి మాత్రమే. ఆ అస్థులకు విలువగూడా సరసంగా కట్టేట్లు చూచుకోవలసి వుంది. అంతేగాక, అబ్బాంకులు భారతదేశంలోని తమ సాధారణ కార్యాలయాలకు పంపవలసిన అన్ని విధాలయిన మొర్రాలను వెంటనే పంపేపిళ్లుగూడా కల్పించాలి. ఆ బ్యాంకులలో ఉద్యోగంచేస్తున్నవారిని భారతదేశంలోని ఆ బ్యాంకుల తాలూకు ఇతర శాఖలకు వేయడం జరుగుతుంది గనుక, వారి తాలూకు అన్నిరకాల ఖాతాలు గూడా ఇక్కడికి బదిలీ అయ్యేట్లుగూడా చూడాలి. ఇందుకుగాను, ఆ ఉద్యోగులు సమ్మతించేటట్లే ద్రవ్యాన్నివారికి చెల్లించవలసి గూడా వుంటుంది. వారిని ఇట్లా భారతదేశానికి రానివ్వడమేగాక, వారి భారాలను ఇక్కడికి మార్చుకునే వీల్లను గూడా కల్పించాలి.

"బ్యాంకులను జాతీయంచేసినందుకు వారి పోరాన్ని ఏ విధంగా ఇస్తుందో బర్మా ఇంకా భారతప్రభుత్వానికి తెలియజేయలేదు. ఇప్పుడు ఈజాతీయకరణంవల్ల మన విదేశీద్రవ్యస్థితికి వాటిల్లే పెద్దనష్టం ఏమీవుండదు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 వ్యాపార వాణిజ్య సంబంధాలను గురించి మంతనాలు జరిపి ఒప్పందం వ్రాసుకోడానికి భారత ప్రతినిధివర్గం ఒకటి ఏప్రిల్‌లో ఇండోనేషియాకు బయలుదేరిపోతున్నది.

ఆంధ్ర పత్రిక శోభనుతు పంచాంగములు

వెలువడుటకు సిద్ధముగ నున్నవి. మీ కాపీ నేడే మా ఏజెంటువద్ద రిజర్వు చేసుకొనండి.

మేనేజరు, ఆంధ్ర పత్రిక.

బొంబాయి, ఫిబ్ర 27: 14 మంది రష్యన్ విమాన నిర్మాణ నిపుణుల బృందం ప్రత్యేక ఐ. ఏ. ఎఫ్. విమానంలో ఢిల్లీనుండి బొంబాయి చేరుకున్నది.

కావలెను

ఈ క్రిందిఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భోరతులను వారిస్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకునూన్యూస్‌వెండర్లు కావలెను.

ఊరు.	జిల్లా.
వేటపాలెం	గుంటూరు
చిత్వేల్	కడప

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

దగ్గు నివారించబడును

నా దగ్గు తరించి చేసంత ఎక్కువైంది నేను వదిలిన పని చేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పీపా కోసం నరావరి నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచిగల పెప్స్ బిళ్లలను నన్ను రిందుచుండగా, నా దగ్గు మాయమైంది.

అందరి శమనకర అవిరుద్ధ క్రియలను నిర్మాణించినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్ల శాశ్వత పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గి ఉంచుకొంటున్నాను.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు
దగ్గుకు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు.
మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

సి. టి. పులపార్ట్ (ఇండియా) ప్రైవేట్ లి.,
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ, 86, నైనియప్పనాయకన్‌వీధి, మద్రాసు-3.

పుస్తకములు

తెలుగు, హిందీ స్వయంశిక్ష; ఇతరుల సహాయం లేకనే హిందీ చదువును, వ్రాయను, మాట్లాడను, అతి సులభంగా నేర్చుకొనుచున్నారు. వెల రూ. 4-50. పోస్టు కర్చులు 0-85. జగన్నాథ్ & కో, పి.బి.1859, మద్రాస్-1

శ్రేష్ఠమైనవి

ఇండియన్ ఇంప్లిమెంట్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, అలిగర్.

TIGER GROUP OF INDUSTRIES

విశాఖపట్నం మునిసిపాలిటి

నోటీసు

1963-64 సం॥ నకు మునిసిపల్ మార్కెట్లు, బండ్లనిట్టులు, కమేళాలు, బస్ స్టాండు వగైరాలయందు రుసుములు వసూలు చేసుకొను హక్కులున్ను, టర్నర్స్ సత్రము నందు లాండరీ, కిరాణాకొట్టు, రెస్టారెంటు నడుపుకొను హక్కులున్ను, మునిసిపాలిటికి చెందిన వివిధ ప్రయోజనాలలో పనుగడ్డి, తాటి ఆకులు కోసికొని, ఎత్తుకుపోయే హక్కులున్ను, కొబ్బరిచెట్లు, మామిడిచెట్లు వగైరాల ఫలసాయము అనుభవించే హక్కున్ను మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలముద్వారా 14-3-63 తేది మ॥ 10 గంటలకు, అవసరమైన దరిమిలా తేదీలలో అమ్మబడును. వేలం నోటిఫికేషన్‌లో పూర్తి వివరములు ప్రకటించబడి యున్నది. కావలసినవారు మునిసిపల్ ఆఫీసునకు దరఖాస్తు చేసి పొందవచ్చును.

(సం) అజిత్ సింగ్,
కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్,
మునిసిపల్ ఆఫీసు, విశాఖపట్నం.
19-2-1963

కుటుంబ నియంత్రణ
ప్లానిటాబ్ తో
మిక్కిలి సులభము!

PLANITAB
OVULES
HIND CHEMICALS LTD., KANPUR

Consult Doctor or
F. P. Clinic

శ్రీ త్యాగరాజ ఉత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి 24: సద్గురు సంగీత సభవారు యిక్కడ నిర్వహించిన శ్రీ త్యాగరాజ సంగీత నాలుగవ ఉత్సవాలు శ్రీ పోలవరపు రామచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పిండిరాజు వెంకటకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పశుపతి వయోలిన్ వాద్యంతో నేటిపాయంత్రం ఉత్సవ కార్యక్రమం ప్రారంభమైనది.

మదరాసు రేసులు
1962-63
(S.I.T.C రేసింగు కూపన్ పథకం)
శనివారం ... 2 మార్చి 63
ది తె. శ్రీనివాసనే మెమోరియల్ కప్
ఆదివారం ... 10 మార్చి 63
ది ఎం. ఆర్ సి హాస్పిటల్ కప్
ది మద్రాస్ ఏరియా కప్
ది పోలీస్ కప్

ప్రకటన

శ్రీకాకుళం మునిసిపాలిటీ

శ్రీకాకుళం మునిసిపాలిటీకి చెందిన కమేళా ఫెర్రీ, కర్ర బంకులు, పేడ గుత్తవగైరాలు తేది 1963-64 సంవత్సరమునకు గుత్తలు 6-3-63 వ తేది బుధవారము మ॥ 4గంటలకు అవసరమైనయెడల తదితర దినములలో మ్యునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు శ్రీకాకుళం జిల్లా గెజెటునుండిన్ని, మ్యునిసిపల్ ఆఫీసు నుండిన్ని పొందవచ్చును.

బి. వి. నాయుడు,
కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు,
శ్రీకాకుళం,
23-2-63.

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

Small cause Suit No. 324/62

జక్కా బలరామారెడ్డి—వాది And
1. నోటం మృత్యుంజయులు
2. మహాసముద్రం వెంకటప్పయ్య } ప్రతివాదులు

ఈ నెంబరు ప్రతివాదులు వాది పేరటికి వ్రాయించి ఇచ్చియుండే ప్రామిసరీనోటు బాకీ రాబట్టుకొనుటకు వాది ప్రతివాదులమీద ఈ నెంబర్ను దావా దాఖలుచేసి వున్నాడు. సదరుదావా 2-వ ప్రతివాది ఆక్షేపణలకుగాను తేది 8-3-63 కి వాయిదావేయబడివున్నది. ఆదినం 2-వ ప్రతివాదిహాజరుకానియెడలఅతని పరోక్షమున విమర్శించి తీర్మానించబడును.

C. Satyanarayana Murti,
వాది అడ్వకేటు.

నోటీసు

ఇందువల్ల సకలజనులకు తెలియజేయడ మేమనగా కదిరి తాలూకా, అమడగూరు గ్రామం నా భర్త అయిన కరణం సుబ్బరాయప్ప కుమారుడు కరణం జయరామరావు ఇప్పటికి సుమారు ఒక్క నెలరోజుల క్రిందట ఇల్లువిడిచి వెళ్ళిపోయినారు. అతనికి ఇటీవల కొంతమంది దుర్మార్గుల సహవాసముచేత మనస్సు నెమ్మది లేక వున్నది. అతను చేసినట్టి దానాధీన విక్రయములుగాని, ఇతర ప్రామిసరీనోట్లు వ్రాయించు కొన్నను కుటుంబ అస్తులపై చెల్లనేరవు. నాకు మైనర్ కుమార్లు ఇద్దరు, యిద్దరు ఆడబిడ్డలు వున్నారు, నా పెనిమిటి జయరామరావుగారి అడ్రసు తెల్పినవారికి తగు బహుమానము ఇవ్వబడునని ఇందుమూలముగా సర్వులకు తెల్పడమయినది. కరణం సుబ్బమ్మ, శ్రీ జయరామరావుగారి భార్య, అమడగూరు.

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1963-64 సం॥ నకు మూడు సెట్టులయందు కన్‌సర్వెన్సీ సామగ్రులు సరఫరాచేయుటకు నిర్ణీతఫారములలో సీలువేయబడిన టెండర్లు తేది 8-3-63 మ॥ 3 గంటలలోగా కమీషనర్‌గారికి అందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజు మ॥ 3-30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు సెట్టు ఒకటికి రు. 3/- (మూడు రూపాయలు మాత్రము) మ్యునిసిపల్ ట్రెజరీలో తేది 7-3-63 మ॥ 2 గంటలకువరకు ఆఫీసు పనిచేయు రోజులలో చెల్లించి మునిసిపల్ హెల్త్ ఆఫీసరు ఆఫీసునుండి పొందవచ్చును.

మహమ్మద్ బషీర్ అహమ్మద్,
కమీషనర్.
మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ,
20-2-63

రాజంపేట పంచాయితీ

వేలము మరియు టెండరు నోటీసు

రాజంపేట పంచాయితీకి చెందిన 1. సంత మార్కెటు 2. దినసరి మార్కెటు 3. బండ్ల మిట్ట 4. స్లాటర్‌హౌస్ 5. బస్‌స్టాండులో 1963-64 సం॥ నకు గుత్తరుసుములు వసూలుచేసుకొను హక్కులు 11-3-63 తేది మ॥ 2 గంటలకు పంచాయితీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగ వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు ఒక్కొక్క వేలమునకు రు. 100/-లు ధరావత్తు చెల్లించి పాట పాడవలయును.

ఆదేదినము సా॥ 4 గంటలకు రాజంపేట పంచాయితీకి కమునుబండ్లు మైలబండి. సెస్ ఫూల్ బండ్లు లాగుటకు నాలుగు బలిష్ఠమైనదున్నపోతులు 1963-64 సం॥ కు సప్లయి చేయుటకు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచే తీసుకొనబడును. ధరావత్తు రు. 50 చెల్లించి టెండరుతోకూడ రసీదు పంపుకోవలయును. ఇతర వివరములు, కండిషనులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. ధరావత్తులేని టెండర్లు, సకాలములోరాని టెండర్లు అంగీకరించబడవు.

(సం) వి. ఆర్. నరసనారాయణ,
రాజంపేట,
22-2-63
ప్రెసిడెంటు & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్‌చార్జ్.

కృష్ణాజిల్లా విద్యార్థుల శరీర సౌష్ఠవ పోటీ

విజయవాడలోలయన్స్‌క్లబ్‌చే నిర్వహణ

విజయవాడ, ఫిబ్రవరి 27: విజయవాడలయన్స్‌క్లబ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఇర్కడ ఫిబ్రవరి 28 వ తేదీన గురువారంనాడు కృష్ణాజిల్లా కళాశాలల హైస్కూలు విద్యార్థులకు రాష్ట్ర, శరీరసౌష్ఠం పోటీలు నిర్వహించబడుతున్నట్లుక్లబ్ (కనాల్ రోడ్, విజయవాడ-1.) కోశాధికారి శ్రీ జె. చంద్రమౌళి తెల్పుతున్నారు.

పోటీల వివరాలు

ఈత: బందరుకాల్వ (నాలు ప్రవాహం) లో రెండు ఫర్లాంగులు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమగును. 7-45 గంటలకు పోటీదార్లు క్లబ్ కార్యదర్శి శ్రీ కె సీతారామం (అడ్వొకేట్, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నరుపేట) గృహమునందర్కు చేరవలెను.

శరీర సౌష్ఠవం పోటీ గురువారం సాయంకాలం నాలుగు గంటలకు శ్రీరామకృష్ణ గంధర్వ విద్యాలయంలో (రామమోహన్ థియేటర్ బ్రదర్స్, జంక్షన్ రోడ్డు; గవర్నరుపేట) జరుగును. పోటీదార్లు మధ్యాహ్నం రెండు గంటలకే అచటకు చేరవలెనని నిర్వాహకులు తెల్పుతున్నారు.

తణుకులో భారత బాస్కెట్ బాల్ పోటీలు

పెద్దపెట్టున ఏర్పాట్లు

తణుకు, ఫిబ్రవరి 27: ఆంధ్రవిశ్వవిద్యాలయ ఇంటర్‌సోసియేషన్ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. శర్మ ఇలా తెల్పుతున్నారు.

ప్రతిసంవత్సరము తణుకులో జరుపబడుచున్న "శ్రీ నిడదవోలు వెంకట్రామయ్య మెమోరియల్ ఆలిండియ ఫ్లడ్‌లైట్ బాస్కెట్ బాల్ ఆటలపోటీలు" మే 9, 10, 11, 12 తేదీలలో తణుకులో జరుపబడును. పాల్గొనుటీములకు భోజన, వసతి సౌకర్యములు కలవు. వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయగోరుచున్నాము: యస్. సూర్యనారాయణ, బాయుల్ ఇన్‌స్పెక్టరు, ట్రెజరర్ "ఆంధ్ర ఎమ్యూర్ జీవితభీమాసంస్థ" తణుకు, పశ్చిమ గోదావరిజిల్లా. దరాబోయిన శ్రీ

సాదేతో భీమబలాల

గ్రామీణప్రాంత హాస్టాను ఏజెంట్ల ఎన్నిక

లక్ష్మణ్‌కు నాయకత్వం

బెంగుళూరు, ఫిబ్రవరి 26: మార్చి రెండవతేదీనుంచి మద్రాసు కార్పొరేషన్ స్టేడియమ్‌లో ప్రారంభం కానున్న 28 వ జాతీయ హాకీ చాంపియన్‌షిప్ (రంగస్వామికప్) పోటీలకు సాయుధబలాల టీముకు క్రింది 16 మంది ఎన్నికైనారు.

ఎన్. లక్ష్మణ్ ((కెప్టెన్), గిజేంద్రసింగ్, మూర్తి, ప్యారసింగ్, బి. ఎన్. ఢిల్లన్ (సీనియర్), దేశ్ ముఖ్, ఎన్. ఎన్. ఢిల్లన్ (జూనియర్), ఎ. హెచ్. ఖాన్, జీవన్‌సింగ్, చార్లెస్, పీటర్ (వైస్‌కెప్టెన్), ఎ. ఎస్. మహజన్: బందూపాటిల్, టోపో, గోర్ల్, బల్జీర్‌సింగ్.

ఈ సంవత్సరం 22 టీములు పాల్గొంటున్నవి. ఒక్క అస్సాం రావడం లేదు.

నిరుడు రంగస్వామికప్‌ను పంజాబ్ సాధించింది.

రైల్వేస్. సర్వీసెస్, బెంగాల్, మహారాష్ట్రలనుంచి గట్టిటీములు రాగలవని,ఆంధ్రప్రదేశ్, మద్రాసు ఏదోఒక సంఘటనం కలిగించవచ్చునని అఖిలభారత సంఘ కార్యదర్శి వారు అనుకొంటున్నారు.

టి. వి. గుప్తపై సెల్వరాజ్ గెలుపు

దక్షిణభారత బిలియార్డ్సు ఫైనల్ లో

మద్రాసు, ఫిబ్రవరి 27: గతరాత్రి చెన్నపురి ఆంధ్రమహాసభలో దక్షిణ భారతమండల బిలియార్డ్స్ ఛాంపియన్‌షిప్ ఫైనలులో బెంగుళూరు ఆటగాడు టి. ఏ. సెల్వరాజ్ మహాసభ ప్రతినిధి టి. వి. గుప్తను 2554-1928 పాయింట్లతో ఓడించారు.

24 వ తేదీన స్నుకర్ ఫైనలులో శ్రీ సెల్వరాజ్ శ్రీ బిలాల్ హుస్సేన్‌పై విజయమొందారు.

ఎస్. ఐ. ఏ. ఏ అధ్యక్షుడు శ్రీ సత్రశాల వెంకట్రామ్ బహుమతులు అందజేశారు.

న్యూజిలెండుపై ఇంగండు గెలుపు

ఆక్లెండ్, ఫిబ్రవరి 27: నేడిక్కడ మొదటి టెస్ట్ క్రికెట్ పోటీలో ఇంగ్లండు, న్యూజిలెండును ఇన్నింగ్స్ 215 పరుగుల తేడాతో ఓడించింది.

స్కోరు: ఇంగ్లండు మొదటిఇన్నింగ్స్ ఏడు వికెట్లకు డిక్లేర్‌చేయడం 562.

[పర్మిట్ 131 బాట్‌కాలేదు, బారింగ్టన్ 126, సైల్ 125, కౌజే 86.]

న్యూజిలెండ్: మొదటి ఇన్నింగ్స్ 258 (మూలె 64, మోట్జ్ 60, టిక్ 59), రెండవఇన్నింగ్స్ 89.

సిక్కింలో పరిపాలనా సంస్కరణలు

జాతీయ కాంగ్రెస్ విజ్ఞప్తి

గాంగ్టోక్, ఫిబ్రవరి 26 రేపింలో ఇత్యసనర పరిస్థితిని పురస్కరించుకొని పరిపాలనా వ్యవహారంలో సంస్కరణలు ప్రవేశపెట్టవలసిందిగా సిక్కిం జాతీయ కాంగ్రెస్ సిక్కిం మహారాజుకు ఒక విజ్ఞాపనాన్ని సమర్పించింది.

ప్రజలలో నిరాశ, నిస్పృహలు బాగా అభివృద్ధి చెందాయని, పరిస్థితి చక్కబరచవలసిన అవసరం వున్నదని ఈ కాంగ్రెస్ తన విజ్ఞాపనలో పేర్కొన్నది.

ఈ విజ్ఞాపనలో ఇంకా ఈక్రింద విషయాలుగూడా వున్నాయి: "సిక్కిం రాజ్యసభ గత మే నెలలో రద్దుచేయబడింది. అయినా అందులోని నల్గురు సభ్యులు ఇంకా పరిపాలనాధికారంలో అట్లాగే వున్నారు. వీరిని ఇప్పుడు ప్రజాప్రతినిధులనడానికీ వీలుకాదు. అందువల్ల దేశంలో ఎన్నికలు జరపడానికి ముందు 1958 నాటి రాజ్యసభను పునరుద్ధరించడం అవసరం. ప్రస్తుత అత్యవసర పరిస్థితి అంతరాయము ఈసభ వుండాలి. అంతేగాక దాన్ని విస్తృతంచేసి, అందులో దేశంలోని మారుమూల రాజకీయ పక్షాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి. ఇట్లా చెయ్యడం ఇష్టంలేని పక్షంలో, ప్రస్తుతం అమలులోవున్న నల్గురు సభ్యుల పరిపాలనాన్ని రద్దుచేసి, మహారాజేప్రయోగా పరిపాలనా బాధ్యతలను వహించాలి."

—నా పెన్.

వివాహము

వారణాసి, ఫిబ్రవరి 26: విజయనగరం మహారాజకుమార్ చిన్నకుమార్తె కుమారి కాళి రామాక్షిదేవికి, పోపాలగడ్డ వాస్తవ్యులు శ్రీ కుమార్ శ్రీమతి సింగజీ కుమారుడు చి॥ కుమార్ ధీరేంద్ర ప్రతాప్‌సింగ్‌కు మొన్న యిక్కడ 'విజయనగరం భవన్'లో వివాహము వైభవముగా జరిగింది.

భారత్‌లో బ్రిటన్ వ్యాపారానికి రక్షణ

పెట్టుబడిని పెంచటమే మార్గం : ప్రఖ్యాత నిపుణుల సూచన

లండన్, ఫిబ్రవరి 24: భారత విదేశీ చరిమాణం, పెరుగుదల కారణంగా భారతదేశములో బ్రిటన్ వాణిజ్యం దెబ్బతినకుండ ఉండాలంటే పరికరాలు పెట్టుబడి పెట్టటం ఒక్కటే మార్గమని ఇద్దరు ప్రముఖ బ్రిటన్ వ్యాపారులు (బ్రిటన్ పత్రికలు సమాచార డైరెక్టర్—జనరల్, సర్ నార్మన్ కిప్లింగ్, వారల్‌లోని సమాచార ప్రతినిధి, డబ్లు కెర్ డొనెల్ 'భారత్ 1963' అనే పత్రికలో వ్రాసిన వివేదికలో పేర్కొనినారు.

ఒక ఎగుమతులలోనే భారత్‌లో బ్రిటన్ వ్యాపారస్థితి నిలబడేదని అంటివేయలేదని వారు తెల్పారు.

ప్రస్తుతం భారత్‌లోని విదేశ ప్రత్యక్ష పెట్టుబడిలో 80 శాతం బ్రిటన్‌దేనని వారు చెప్పారు.

దిగుమతి లైసెన్సుల విధానంలో మార్పును కోరుతూ తాము భారతప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశామని భారత్ రక్షణలో సూచ్యాంశంగా అంగీకరించిందని వారు తెల్పారు.

రాబోయే సంవత్సరాలవరకు భారత్ విదేశీ ఋణాలపై ఆధారపడవలసి యున్నదని భారత్ గమనములను పెంచగల్గి, ఇతర రాజ్యాలు భారత సరకులను కొనటానికి యిష్టపడినప్పుడు మాత్రమే భారత్‌కు ఈ సమస్య పరిష్కారం కాగలదని వారు పేర్కొనినారు.

పలివెల పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

ముంగండ, ఫిబ్రవరి 26 : కొత్తపేట తాలూకా పలివెల గ్రామపంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ గాలిదేవర వెంకటరత్నం తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వరుసగా మూడు పంచాయతీసమితి సమావేశాలకు హాజరుకానందున పుల్లేటికుర్రు పంచాయతీసమితివారు పలివెల పంచాయతీ అధ్యక్షుడైన శ్రీ గాలిదేవర వెంకటరత్నం సభ్యత్వాన్ని రద్దుచేశారు. అందువల్ల మళ్ళీ యీ నెల 20 వ తేదీన పై పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక జరిగింది. గత 20 సంవత్సరాలుగా పలివెల పంచాయతీ అధ్యక్షుని ఎన్నికను ఏకగ్రీవంగా జరిపిస్తూ, గ్రామ ప్రతిష్ఠను నిలిపిన పంచాయతీ సభ్యులను శ్రీ తురగా పురుషోత్తం అభినందించారు. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, మార్చి 1

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని : 6-55 సూక్తి ముక్తావళి 7-15 ప్రస్తుతాంశం 7-20 గాంధీ మార్గము 7-30 వి. ఎ. మసారే: సితార్ 8-15 దేశభక్తి పాటలు 8-30 కె. ఆర్. ప్రేమ, కే. ఆర్. గోదా మణి 9 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1 విశ్వవిద్యాలయాలకు (విజయవాడనుండి రిలే) 1-30 ఎ, ఎ. మసారే: సితార్ 1-40 హిం. వా. 2 బి వరె 2-10 ఉ. వా. 2-30 బి వరె 3 ప్రసార సమాప్తి.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 మరాటీ శ్రోతలకు 7-15 గాంధీపదే (హిందీ) 7-30 ఉ. వా. 7-45 కర్ణాటక సంగీతకచేరీ (మద్రాస్ నుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశాలపై దర్శ 9-16 ఆంగ్ల కార్యక్రమం 9-30 నాటిక (విజయవాడనుండి రిలే) 9-45 (ఉర్దూ) నాటిక 10-15 వి. ఎ. మసారే: సితార్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు.)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వరె 12-10 యామర్తి వరలక్ష్మి 12-30 ఎ వరె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి రూపకం (విజయవాడ నుండి రిలే) 7-45 ఎ వరె 9-45 కె. ఆర్. ప్రేమ, ఆర్. కె. గోదా మణి 10-30 ఎ వరె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార నిరీక్షణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటి నిశీథం 7-20 గాంధీమాము 7-30 కోట రామకృష్ణయ్య వయోలిన్ 8-15 హైదరాబాద్ ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రీగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారత దేశము: చైనాఘాతము రూపకము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల చర్చ 1-30 ఫిల్మ్ సంగీతము 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం స్త్రీలకు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జయభేరి 7-45 సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశాలపై చర్చ 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 విష్ణుభక్తి నాటిక ఎస్. రామకృష్ణరావు 9-45 దమయంతి (హిందీ) సంగీతం రూపకం 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాడ్‌గల్ 7-00 ఆరుల్‌వాక్కు: మత్రగంధ పఠనం 7-05 వాద్యసంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 శెయిది కురిప్పగల్ 7-35 తిరువళి 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 హిందూస్థానీ సంగీతము 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన. 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 విరామసంగీతం 2-45 పాఠశాలలకు జ్ఞానులోథ —శంకరాచార్య ప్రవంగము పి. ఆర్. శర్మ 3-15 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 ముఖవీణ నిలయవిద్వాంసుడు 5-45 గాంధీఅంబరి 6 భజన్ 6-05 ప్రాంతీయశెయిదిగల్ 6-20 గ్రామస్థులకు తిరుచ్చినుండి రిలే 7-15 త. వా. 7-30 పొంగియెయుం భారతం (తమిళ) రూపకము 7-45 పల్లడం వి. ఎస్. రాజన్ వేణువు 9-00 వాద్యగోష్ఠి 9-15 కదంబం 9-45 సంగీతామృతం టి. వి. నమశ్శివాయం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వరె 8-15 ప్రసారసమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వరె 1-00 మాదర్‌సంగీతి స్త్రీలకు 1-40 గీతమంజరి 2-00 మధుర గీతము 2-10 ఎ వరె 2-40 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతము 6-05 ఎ వరె 6-20 వాతావరణసూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 ఎస్. ఎస్. లక్ష్మి 7-15 సంగీతగాన 7-30 జయభేరి రూపకం (విజయవాడనుండి రిలే) 7-45 ఎ వరె 8-55 నేటి ముఖ్యాంశాలపై చర్చ 9-15 భారతదేశాలు చైనా 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 ప్రసార సమాప్తి.

ప్రమాదంవల్ల చైనా అణు కేంద్ర ధ్వంసం

ఇటీవలి పాటవపరీక్షే దీనికి ఇదే మూలమైనట్లు వార్తలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: సింకియాంగ్‌లోని చైనా అణు పరిశోధన కేంద్రంలో ఈనెల్ల ప్రమాదవశాత్తూ బక్రేలును సంభవించి, ఆ కేంద్రం చాలా నష్టానికి గురి అయిందని శూర్యు జర్మనీ సర్వాలద్వారా తెలిసింది.

చైనా పరిశోధనాలయం తయారుచేసిన ఒక అణ్వాయుధాన్ని ప్రేలినట్లు ఈ నెల 13 వ తేదీన మొదట వార్త కూడ దీనికి ముడిపెట్టి చెప్పినా అన్నది ఇప్పటికీ ప్రశ్న అయింది. అక్కడి శాస్త్రజ్ఞులు వెంటనే ఏమీ చెప్పలేకుండా వున్నారు.

చైనా విజయవంతంగా పాటవపరీక్ష జరిపిందంటేదుకు ఆధారంగా సింకియాంగ్ ఎడారిపై భగభగలాడే విస్ఫోటమైన మబ్బులు కనబడినాయన్నదొకటి, టిబెట్టు నుంచివచ్చే కొంద కులు చైనా ఆటువంటి పరీక్షకు సన్నాహాలు చేస్తున్నదని చెప్పారన్నదొకటి పేర్కొనవచ్చు.

అయితే చైనాకు అణ్వాయుధం ఉన్నదనో, దాదాపు సమకూరిందనో ధృవపడని వార్తలు వచ్చటం ఇదే మొదటిసారి కాదు. 1961 జనవరిలోనే సింకియాంగ్‌లో అణ్వాయుధం ప్రేలినట్లు వత్రికలలో పడింది. అది ప్రమాదవశాత్తూ జరిగిందనీ, పాలమంది శాస్త్రజ్ఞులు చనిపోయారనీ, అందుచేత ఆ విషయాన్ని బయటికి పొక్కనివ్వలేదనీ ఆ వార్త తెలిపింది. అమెరికా ఇదివరలో సమోదుచేసిన అంశాలను బట్టి 1955 లోనే సింకియాంగ్‌లో అణ్వాయుధం ప్రేలిందనీ, అదికాక 1958-లో 8 కిలోటన్నుల అణుబాంబు ప్రేలినట్లు దాఖలాలు వున్నవని తెలుస్తోంది.

జపాన్ శాస్త్రజ్ఞులు చైనా మొదటి అణ్వాయుధం 1962 చివరలోనో, 1963 ప్రారంభంలోనో ప్రేల్చబడవచ్చునని చెబుతూ వచ్చారు.

చైనా ప్రథమ అణ్వస్త్రపాటవ పరీక్షకు రంగం సిద్ధం అయినట్లు పీకింగ్ ప్రకటించినదనీ, 1963 వసంతకాలంలో ఆ పరీక్ష జరుగవచ్చుననీ బెల్‌గ్రేడ్ రేడియో పేర్కొంది. మాస్కోనుంచి గత సెప్టెంబర్‌లో ఒక వార్త వంపాడు. ఫిబ్రవరి 13 వ తేదీవార్త వచ్చిన గంగ్టోక్‌నుంచే గత డిసెంబరులో వచ్చిన ఒక వార్త చైనా సింకియాంగ్‌లో త్వరలోనే ఒక పెద్ద అణుబాంబును ప్రేల్చుతుందని లాసా రేడియో ప్రకటించినట్లు వెల్లడించింది.

గత శిశిర రుతువులో చైనా జయప్రదంగా సాటువ పరీక్ష జరిపిందనే పుకారు వ్యాపించినప్పుడు, రష్యా చైనాకు అణ్వాయుధాలను ఇవ్వలేదని శ్రీ క్రుష్చేవ్ అన్నట్లు ఒక అమెరికన్ పత్రిక ప్రచురించింది.

ఫీల్డ్‌మార్షల్ లార్డ్ మంగమరీ చౌ ఎన్‌లై తో తన సంభాషణగురించి చెబుతూ, అణ్వాయుధాలను తయారుచేయటానికి చైనా నిశ్చయించుకొన్నదనీ, కాని దానికి అధిక ప్రాధాన్యమివ్వలేదనీ చౌ తనకు చెప్పినట్లు వెల్లడించి వున్నారు.

సేనా నిర్వాహక సిబ్బంది కాంగోలో నిలుపుదల

సమితి కోర్కెకు భారత్ అంగీకారం

సమితి కార్యాలయం, న్యూయార్కు, ఫిబ్రవరి 26 : 5600 మంది సంఖ్యాబలం కల కాంగో భారత సేనాదళంలో 1000 మంది పై చిలుకు నిర్వాహక సిబ్బందిని అవసరమైనన్నాళ్ళు కాంగోలో ఉంచటానికి భారత్ అంగీకరించిందని నేడిచట వెల్లడి చెయ్యబడింది.

కాంగోనుంచి మొత్తం 4597 మంది సేనలను తిరిగి భారత్‌కు రప్పిస్తున్నారు. వారు రెండు జట్లుగా వస్తున్నారు. మొదటి జట్టు మార్చి 26 న, రెండవజట్టు ఏప్రిల్ 19 న బొంబాయి చేరుకుంటుందని భావిస్తున్నారు.

సమితి కోర్కెపై భారత్ తనసేనా నిర్వాహక సిబ్బందిని కాంగోలో ఉంచటానికి వప్పుకున్నది. వారినికూడా వచ్చే రెండు నెలల్లో తగ్గించివేస్తారని తెలుస్తున్నది.

సైనికులు కాక భారత్‌కు కాంగోలో 80 మంది సిబ్బంది, 4 గురు వైమానికోద్యోగులు, 932 మంది నిర్వాహక సిబ్బంది ఉన్నారు. వారు ప్రస్తుతం కాంగోలో ఉ

కొలంబో ప్రతిపాదనలను చైనా కూడా ఒప్పుకొనే సూచన

నేపాలపై ప్రకటన: నెహ్రూ రాజకీయ నేతురతకు సర్వత్రా జోహార్లు

టోక్యో, ఫిబ్రవరి 27:

భారత్‌వలె చైనాకూడా తమ సరిహద్దువివాదంపై కొలంబో మహాసభ రాజ్యాల ప్రతిపాదనలను మొత్తంగా ఆమోదించినట్లు త్వరలో ప్రకటించబోతున్నదని అత్యున్నత విదేశ రాజకీయవర్గాలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నవి.

శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే జనవరి 12 న న్యూఢిల్లీ వచ్చి మ్నెడు భారత్ వైఖరిగురించి ఆమెకు శ్రీ నెహ్రూ చక్కగా ఒప్పించేనరికి చైనా సిద్ధమయిందంటున్నారు. కొలంబో ప్రతిపాదనలు మొత్తంగా ఆమోదించినట్లు భారత్ ప్రకటించేనరికి చైనా చిక్కులో పడుతుందంటున్నారు.

భారతప్రధాని ఎంతటి వదురత ప్రదర్శించారూ-అంటే కొలంబోరాజ్యాలక్ష్మి పరించకపోతే ఆపరం చైనా నెర్రిపిడే పడుతుందని అంటున్నారు.

కంబోడియా రాజ్యాంగాధినేత శ్రీ నరోత్తమ్ సిహనోక్ రాయబార్ పెకింగ్ సందర్శించి నప్పుడు శ్రీమతి సిరిమావోతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతూనే వున్నారు. గతవారం పెకింగ్, షాంగ్‌హైలో ఆయన ప్రకటనలు చేస్తూ కొలంబో ప్రతిపాదనల అంతిమసాఫల్యం పట్ల దృఢవిశ్వాసం ప్రకటించారు. అది కేవలం మధురాశయంకాదని, చైనావాళ్లు కులంతో జరిపిన చర్చలుదృష్ట్యా ఆ ప్రకటనలు వెలువడినవని అంటున్నారు. ఇక గత్యంతరం లేదు కాబట్టి కొలంబో ప్రతిపాదనలు మొత్తంగా ఆమోదిస్తున్నట్లు చైనా త్వరలో ప్రకటించగలదు. ఆసియా ఆఫ్రికారాజ్యాల సుప్రయత్నాన్ని పాడుగుట్టకోడానికి చైనా సాహసించదంటున్నారు.

ఇందుకు అనుగుణంగా ఒకటిరెండురోజులలోనే సూచన వెలువడవచ్చునని అనుకుంటున్నారు కూడా.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో కేరళ స్వతంత్ర సభ్యుని చేరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: కేరళనుంచి స్వతంత్ర సభ్యుడుగా ఎన్నికైన శ్రీ పి. యస్. నటరాజపిళ్లను కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నేడు తనలో చేర్చుకున్నది.

చైనా-భారత్ సరిహద్దు వివాదం

శాంతియుతంగా పరిష్కారం కావాలని భుట్టో

పెకింగ్, ఫిబ్రవరి 26: చైనా రిపబ్లిక్ (కమ్యూనిస్టు చైనా), దాని ప్రజలు 65 కోట్లమందీ ఐక్యరాజ్య సమితిలో లేనందున ఆ సంస్థ "ఐక్యసమితి"గా వ్యవహరించబడే అర్హత పొందివుండలేదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫికర్ భుట్టో వ్యాఖ్యానించినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం గౌరవార్థం కాంటన్‌లో క్వాంగ్‌టాంగ్ రాష్ట్ర గవర్నర్ చెన్‌యు చేసిన విందులో శ్రీ భుట్టో ప్రసంగిస్తూ చైనా సమితిలో స్థానం వహించే సుదినం దగ్గరలోనే వున్నదని అనుకున్నానన్నారు. సమితి సభ్యురాలుగా చైనా ప్రపంచ శాంతికి మరింత కృషి సాగించగలదనే విశ్వాసాన్ని ప్రకటించారు.

"గత ఐదేళ్ళలో, ముఖ్యంగా నిరుడు పాకిస్తాన్, చైనాలమధ్య మైత్రి సంబంధాలు దృఢతరమైనవి. చైనా-భారత్ సరిహద్దు వివాదం శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కారం కావాలి. చైనా ఆశయం ఇదేనని పాకిస్తాన్ అభిప్రాయం పడుతున్నది. అందువేతనే చైనా పాకిస్తాన్‌లు మరింత సన్నిహితమైనవి" అని శ్రీ భుట్టో పేర్కొన్నారు.

పాక్-చైనా సరిహద్దు ఒడంబడికపై సంతకాలు చెయ్యడం నిమిత్తం భుట్టో ప్రభృతులు పెకింగ్ వస్తున్న విషయం పాటకులకువిదితమే.

అస్సాంతో నీఫా విలీనం

ప్రస్తుతం అనవసరం: మద్రాసు గవర్నర్ సూచన

తేజ్‌పూర్, ఫిబ్రవరి 26: చైనా దురాక్రమణనుంచి రక్షణనిమిత్తం నీఫాప్రజలకు అండగా వారి వెనుకదేశం అంతా నిలబడిందని మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాంమేధి నేడు బోందిలావద్ద కొండజాతి ప్రజల స్వాగతసభలో చెప్పారు.

శ్రీ మేధి హెలికాప్టర్‌లోవచ్చారు. గ్రామపెద్ద తదితరులు సంప్రదాయానుసారం దుమార్చ్లు సమర్పించారు. గవర్నరు ప్రసంగిస్తూ నీఫాప్రజలు ఒంటరిగా లేరని, వారికి సకలవిధాల సహాయపడేందుకు దేశప్రజలంతా ఎలా ముందుకొచ్చిందీ చూసే వుంటారని విదే: దురాక్రమణనుంచి దేశాన్ని రక్షించేందుకు మన సైన్యాన్నికూడా శక్తివంతం చేయడం జరిగిందని తెలిపారు. నీఫా యువజనులు రక్షణకార్యకలాపాలో శిక్షణపొందితే, శత్రువు మళ్లీ ఇక్కడ చొరబడడని సూచించారు.

నీఫా పర్యటన అనంతరం తేజ్‌పూరువద్ద విలేకరులతో మాట్లాడుతూ నీఫాను ప్రస్తుత సమయంలో అస్సాంతో విలీనం చేయవలసిన అవసరం ఏమీ కనిపించదన్నారు. అయితే రెండింటి మధ్య సమన్వయంవుండాలని, అది ఉభయులకు ప్రయోజనకారికాగలదని చెప్పారు.

"నీఫాప్రజల మనోనిబ్బరంగట్టిది. అయినా సంఘసేవకులు కొందరు అక్కడికెళ్లి ఆ ప్రజలకు సేవచేయాలి. నీఫాలో అస్సామీ కూడా హిందీలోపాటు అధికారభాషగా ప్రవేశపెట్టాలి. అయితే తుది నిర్ణయం ప్రజలకే వదలాలి. చైనా దాడి మూలంగా ఆచటి ప్రజల కుటీర పరిశ్రమ దెబ్బతిన్నది. దానిని తక్షణం పునరుద్ధరించాలి" అని వివరించారు.

రక్షణబాండ్లలో జీవిత భీమా సంస్థ పెట్టుబడి

బొంబాయి: ఫిబ్రవరి 27: జీవితభీమా సంస్థ 4¾%జాతీయ రక్షణ బాండ్లకులో గడ ఇచ్చిన రు 5 కోట్లుగాక ఇంకో రు 2 కోట్లు ఇచ్చారు. దీనితో జాతీయ రక్షణ బాండ్లలో మొత్తము పెట్టుబడి రు 7 కోట్లు అయింది.

లిథువేనియా ఉపప్రధాని సాంగేలా బర్తరఫు

మాస్కో, ఫిబ్రవరి 26: లిథువేనియా తొలి ఉపప్రధాని, ఆ ప్రాంతపు వ్యవసాయోత్పత్తి శాఖామంత్రి, శ్రీ ఆర్. ఐ. సాంగేలా పదవినుండి బర్తరఫు చేయబడ్డారని వారి స్థానంలో శ్రీ వె. గ్రిగా లూనస్ నియమింపబడ్డారని నేడిచట వెల్లడయ్యింది.

పారిస్, ఫిబ్రవరి 26: ఫ్రెంచు దూస్య సైనికసంస్థ అగ్రనాయకులలో ఒకడైన మాజీ కర్నల్ ఆంటోనీఆర్గో అరెస్టు అయినట్లు ఫిబ్రవరి 26-న పారిస్‌లో ప్రకటించారు.

రైళ్ల రాకపోకల ఆలస్యంపై దర్యాప్తు

రైల్వేమంత్రి హామీ: ప్రయాణికులకు సౌకర్యాల విషయంలో తీవ్రకృషి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

రైళ్ళదేళలు పాటించేందుకు, ఈ సందర్భంగా ఫిర్యాదులకు ఆస్కారంలేకుండా చేసేందుకు తాను పాటుపడగలనని రైల్వేలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడిక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సర్వప్రతినిధిసభలో హామీ యిచ్చారు.

ప్రధాని శ్రీ నెహ్రూ సభకు అధ్యక్షత వహించారు.

రైల్వే బడ్జెట్‌పైన పార్టీ సభలో నేడు చర్చ జరిగినప్పుడు రైళ్లు నిర్ణీతమైన వేళల కంటె ఆలస్యంగా గమ్యం చేరడంపైన, రైల్వేల ముఖ్యంగా దక్షిణ రైల్వేలోని మీటర్ గేజ్ బండ్ల రాకపోకలు ఇతర వ్యవహారాలపైన సభ్యులు విమర్శలు చేశారు.

ఆలస్య నివారణకు చర్యలు తీసుకోవాలని కొందరు సభ్యులు కోరగా మరికొందరు రైల్వేల నిర్వహణ వ్యయం పెచ్చుపెరిగిపోతున్నదని, దీనిని అరికట్టాలని అభ్యర్థించారు.

యుద్ధ వ్యూహందృష్ట్యా పణిపూర్, త్రిపురలమధ్య రైలు సంబంధం అవసరమని మణిపూర్ ప్రతినిధి కోరారు.

కొంతమంది చైనీయులు ఎగువ బర్మా నుంచి ఈ ప్రాంతాలలోకి చొరవడినప్పుడు స్థానికులు ఎదుర్కొని తరిమివేసినట్లు వెల్లడించారు.

రైల్వేల భోజన, ఫలహారశాలల అధ్వాన్న స్థితిని కొందరు సభ్యులు వివరించారు.

బెంగుళూరు-సేలం, హన్సల్-మాంగళూరు రైలుమార్గాలు మంజూరైనట్లు మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

రైల్వే ఫలహార భోజనశాలలు లాభం లేకుండా, నష్టం పొందకుండా వుండేపద్ధతిని నిర్వహించబడుతున్నవని, ఇకముందుకూడా ఇది అమలులో వుండగలదని మంత్రి తెలియజేశారు.

ఇంతలో శ్రీ నెహ్రూ జోక్యం కలుగజేసుకొని, రైల్వేలకు సంబంధించిన విషయాలన్నీ రైల్వేలస్థాయి సంఘ సమావేశంలో ప్రస్తావించడం మంచిదన్నారు.

ఎగుమతి సరుకులకు మినహాయింపు

ఎగుమతులను ప్రోత్సహించడానికి వీలుగా కొన్ని తరగతుల ఎగుమతి వస్తువుల రైల్వే రవాణా చార్జీలు తగ్గిస్తూ మంత్రి బుధవారంనాడు పార్లమెంటులో ఒక ప్రకటన చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

సభ్యుల సూచనలన్నింటిని శ్రద్ధగా పరిశీలించగలనని మంత్రి హామీ యిచ్చారు.

కేరళ స్వతంత్రుడు పి. ఎస్. నాగరాజపిళ్ళై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సభ్యుడుగా చేర్చుకోబడినారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్య

ప్రతిష్టంభనం పరిష్కారానికి తటస్థరాజ్యాల ప్రయత్నం

జనీవా, ఫిబ్రవరి 26:

అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధం సందర్భంలో కొత్తగా ఏర్పడిన ప్రతిష్టంభనాన్ని పరిష్కరించేమార్గం అన్వేషించేందుకు 8 తటస్థరాజ్యాల ప్రతినిధులు నేడు అంతరంగికంగా సమావేశమైనారు.

ఏమైనా మార్గం దొరికిందా అని సమావేశానంతరం వారిలో ఒకరిని అడగగా, 'అవునేనా,' అన్నారు.

స్థల పరిశీలన సంఖ్యపై విభేదాలు కారణంగా ఈ నిషేధానికి సంబంధించిన సంప్రతింపులు ఆగిపోయినవైనం తెలిసిందే.

భారత్, బర్మా, ఎథియోపియా, నైజీరియా, ఐక్య అరబ్బు రిపబ్లిక్కు, స్వీడన్, మెక్సికో, బ్రెజిల్. ఈ ఎనిమిది దేశాలవారూ ప్రతి మంగళవారం ఇట్లా సమావేశం అవుతూ వుండాలని నిశ్చయించుకొన్నారు.



అవసరానికి ఆదుకొనే అప్పుడు



ఇండియాలోను, విదేశాలలోను గంతొల్లాది ప్రజలకు జనతా బార్చీలు నిత్య జీవితంలో సహచర్యం నెరపడానికి సర్వవిధాలా తగినట్టివి.



జన్‌త ప్రఖ్యాతిగాంచిన జీప్ బార్చీం ఉత్పత్తిదారులు రచయితలేస్తున్న మరొక మేలిరకం



జీప్ ఫ్లాష్‌లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలహాబాద్

Starting-EF-44.

నాకసలు పళ్లు లేవోచ్!

నాటు రకం మిఠాయిలు నమలడంవల్ల అబ్బాయిగారి పళ్లకి ఎంత ముప్పో — అరిగిన తరువాత కూడా వాడినందువల్ల మీ టైర్లకు అంత ముప్పు వాటిల్లుతుంది.

కొత్త పళ్లు మళ్లీ ఇస్తే వద్దెయ్యవు కదా. కొత్త టైర్లు దొరకడం కూడా ఇబ్బందే. అందువల్ల ముందే జాగ్రత్త పడండి. మీ టైర్లు బాగా అరిగిపోక ముందే మూడ్డరకు తీసుకొచ్చి రీట్రెడ్ చేయించండి.

టైర్‌సోల్స్ TYRESOLES

స్టేన్‌టైర్

అంక్ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
తిరుచ్చి రోడ్ • కోయంబత్తూరు
బ్రాంచీలు:
మద్రాసు తిరుచ్చి నేలూరు విజయవాడ బెంగళూరు కోడియం సికింద్రాబాదు బెంగళూరు కలకత్తా.

EP-STR-13

ఆరోగ్యము పెంచుకొనండి



సంవత్సరమంతా ఆరోగ్యానికి, కుటుంబ మంతా సేవిస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు

ఎర్ర లేబిలు

కేవలం నివారణియే కాదు నమ్మకమైన టానిక్కు కూడా.

- వాటర్‌బరీస్ - సంవత్సరమంతా, పిల్లలకూ, పెద్దలకూ, ఆనందదాయకమైన రుచికరమైన టానిక్కు.
- వాటర్‌బరీస్ రక్తాన్ని బలపరుస్తుంది—నరాలకు సత్తువ నిస్తుంది.
- వాటర్‌బరీస్ ఆకలి పుట్టించడానికీ, జబ్బునుంచి లేచుకొనేవారికీ యిది మంచిది. ఆహార లోపాన్ని యిది పూర్తి చేస్తుంది.
- వాటర్‌బరీస్, కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుకొనే టందుకు ఇది సాటి లేనిది. అనారోగ్యం, ఆకలిలోపం, అలసట, జనిజ లోపం, భౌతిక, మానసిక అలసట — వీటిని దూరం చేస్తుంది.

వార్నర్.లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఎ లో స్థాపితము)



లిప్టన్ లావోజీ టీ

కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

LLO-7 TE

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ ఫాల్గుణ శు॥ పంచమి 1963 సం॥ ఫిబ్రవరి 28 గురువార్ం శు॥ పంచమి సా. 4-8; అశ్విని వ॥ 12-5; వర్జ్యం ఉ. 8-27 ల 9-54 మ॥; వర్జ్యం రా. 8 57 ల 10-26 మ.

శు॥ షష్ఠి మార్చి 1 శుక్రవారం శు॥ షష్ఠి వ. 1-38; భరణి వ॥ 10-14; వర్జ్యం రా. 9-33 ల 11 3 మ.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యత్రీయము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
వరయుణము పరమధర్మవిధముల్ కైలన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ ఫాల్గుణ శు॥ పంచమి
గురువారం

తిరుపతి దేవస్థానం

తిరుమల-తిరుపతి దేవస్థానం వ్యవహారాలపట్ల రాష్ట్రప్రభుత్వం ఇప్పటికైనా శ్రద్ధవహించడం ఎంతైనా హర్షించవలసిన విషయం. దాని పరిస్థితులు అంతగా బాగుండలేదని, దేవుని సొమ్ము దుబారా కావడమేగాక అన్యాక్రాంతంకూడా అవుతున్నదని ఆరోపణలు కొంతకాలంగా వున్నాయి. అక్కడ సాగుతున్న దురాచారాల నన్నింటిని తక్షణమే అరికట్టడం పూర్తిగా సాధ్యం కాని మాట నిజమే అయినా, ఆపరిస్థితులను గట్టిగా అదుపులో పెట్టడంద్వారా కొంతవరకైనా బాగు పరిచే వీలుంటుందన్నది నిర్వివాదమైన విషయం.

ముఖ్యంగా తిరుపతి దేవస్థానం ఆదాయం, కార్యకలాపాలు అధికం అవుతున్నకొద్దీ ఈ విధమైన కట్టడిట్టాలుకూడా అధికం కావలసి వుంటుంది. అందుకు ఇప్పుడు ప్రభుత్వం కొంతవరకు పూనుకుంటున్నది. దేవాదాయ ధర్మాదాయాల కమిషనర్ ప్రతినిధిగా తిరుపతిలో ఒకఅసిస్టెంటు కమిషనర్ ను నియమించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. వీరు దేవస్థానం వ్యవహారాలకు పర్యవేక్షణాధికారిగా వుంటారు. ఈ పర్యవేక్షణ సుష్ఠుగా కొనసాగేటు చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఉద్యోగిని నియమిస్తున్నది. కాని దేవస్థానం తరఫున జరుగుతున్న అన్ని వ్యవహారాలను, ఎంత దక్షుడైనప్పటికీ ఒకవ్యక్తి పర్యవేక్షించగలడ అన్న ప్రశ్న ఏర్పడుతుంది. అయినా మొత్తంమీద ఈ ఏర్పాటు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసిందే.

ఈ సందర్భంలో రాష్ట్ర దేవాదాయాల మంత్రి శ్రీమతి సదాలక్ష్మి ఒక ప్రకటన చేస్తూ తిరుపతి దేవస్థానం విషయంలో ఏర్పడివున్న కొన్ని అసందర్భ పరిస్థితులను తెలియజేశారు. హుండీలలో డబ్బు దొంగతనం, ఇంకా మరికొన్ని దురాచారాలు మొదలైన వాటిని ఆమె పేర్కొన్నారు. అతిపవిత్రమైన ఈ తిరుపతి దివ్యక్షేత్రానికి ఏర్పడిన ఈస్థితి కొత్తదని చెప్పడానికి వీలులేదు. ఎక్కడ పెద్ద మొత్తాలతో కూడిన వ్యవహారాలు సాగుతుంటాయో అక్కడల్లా ఇటువంటి అవలక్షణాలు కొన్ని (ఎన్ని కట్టడిట్టాలు చేసినా) సాగుతూనే వుంటాయన్నవిషయం మరువకూడదు.

తిరుపతి ఇప్పుడు పవిత్ర యాత్రాస్థల స్వభావాన్ని కొంత కోల్పోయి 'విలాస యాత్రా స్థలం'గా మారుతున్న దేమో ననిపిస్తుంది. ఈ మార్పుకు ప్రధానమైన కారణాలు ఏమిటో ముఖ్యంగా పరిశీలించాలి. పూర్వం అంటే విస్తృత సౌకర్యాలు లేనికాలంలో వున్న స్థల పవిత్రత్వం ఇప్పుడు కొంత కొరవడుతున్నదంటే అది ఆ సౌకర్యాలలో వున్న దోషమో లేక ఆ సౌకర్యాలను పాలిస్తూవున్న పద్ధతిలోని దోషమో కూడ తేల్చడం యోగ్యమనిపిస్తుంది. తిరుపతివంటిచోట యాత్రికులకు సౌకర్యాలు కల్పించరాదని ఎవ్వరూ అనరు; అనలేరు. గత పదిసంవత్సరాలలోను దేవస్థానం ఆదాయం ఎంతో పెరిగి ఇప్పుడు 140 లక్షలుగా వున్నదంటే అందుకు ఈ సౌకర్యాలను పెంచడమే ప్రధాన కారణమని నిస్సందేహంగా చెప్పవలసి వుంటుంది. అయితే, ఆ సౌకర్యాల నిర్వహణ ఎంతవరకు అపమార్గాన పడిందోకూడ శ్రద్ధగా ఆలోచించాలి.

పైగా సౌకర్యాలు కొన్ని పెద్దవారికి బాగా వినియోగపడేవి, విలాసంగా కాలం గడపడానికి ఉపయోగపడేవి అవడం కూడ గమనార్హం. కొండమీద సామాన్యజనం నిల్వడానికి ఏర్పరచిన సౌకర్యాలు ఎంతవరకు అధికమవుతున్నాయో కూడ చూడాలి పైగా యాత్రికులను కొంత మోసం చెయ్యడం కూడా (దేవస్థానానికి ఈ వ్యవహారంతో సంబంధం లేకపోవచ్చు) తగ్గలేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలన్నిటిని పరిశీలించి అవసరమైన కట్టుదిట్టాలు చేయడానికి పూనుకొనడం మంచిది.

అంతేగాక దేవస్థానంబోర్డు సంగతికూడా కొంత విచారించవలసివుంది. ఆ బోర్డు సరిగా పని చేస్తున్నట్లుకూడ తోచదు; అది జరుపుతున్న సమావేశాల ధోరణినిబట్టే ఈసంగతి తెలుస్తున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తనబాధ్యతలను ఎంతవరకు సక్రమంగా నిర్వహిస్తున్నదో చెప్పలేము. తిరుపతి దేవస్థానం చట్టాన్ని చేసి చాలా కాలమైంది; ఈలోగా తిరుపతికి సంబంధించిన వ్యవహారంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రభుత్వం తనకైతాను ఈ వ్యవహారాన్నంతా ఆకళింపుచేసుకొని ఏమిచెయ్యాలో తెల్సుకొనడం తేలికపని కాదు; పైగా తిరుపతి దేవస్థానం చిన్నదికాదు. ఆ దేవస్థానం కార్యకలాపాలుకూడ అల్పమైనవికాదు. అందువల్ల ఈ దేవస్థానం వ్యవహారాలను ఎట్లా నడిపిస్తే బాగుంటుందో సమగ్రమైన పరిశీలనజరిపి తగిన దీర్ఘకాలిక, అల్పకాలిక సిఫార్సులు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి విచారణ సంఘాన్ని వేసి వాటి ప్రకారం కావలసిన ఏర్పాట్లు చేయడం యోగ్యమనిపించుకుంటుంది.

చైనా అణ్వస్త్ర పరీక్షలు

వార్తలు ధృవపడలేదని రాజ్యసభలో నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: చైనీయులు అణ్వస్త్ర పరీక్షలను జరుపుతున్నారనే వార్తలు ఇంతవరకు ధృవపడలేదని నేడు రాజ్యసభలో ప్రధాని, శ్రీనెహ్రూ తెల్పారు.

చైనా గోబి ఎడారిలో అణుబాంబును ప్రయోగించ నుద్దేశిస్తున్నట్లు వెలువడిన వార్తలను శ్రీ ఏ. డి. మణి ప్రభుత్వం దృష్టికి తీసుకునిరాగా ప్రధాని ధార్మికశక్తి పెరిగిందేమో పరిశీలించటానికి క్యారులో సహా వివిధ భారతప్రాంతాల గాలి, నీరు, నేలను తడవ తడవకు పరీక్షిస్తున్నారని, తాజా పరీక్షలు అసాధారణమైన నవిషయాన్ని దేన్నీ బైటపెట్టలేదని చెప్పారు.

తిరుపతి దేవస్థానం వ్యవహారాలు:

పర్యవేక్షణకు అసిస్టెంటు కమీషనర్ నియామకం

అక్రమాలనుఅరికట్టేందుకుప్రభుత్వచర్యలు: మంత్రి శ్రీమతి సదాలక్ష్మి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 26:

"నానాటికి పెరిగిపోతున్న తిరుపతి దేవస్థానం కార్యకలాపాలను సమర్థనీయంగా పర్యవేక్షించే నిమిత్తం దేవాదాయ ధర్మాదాయాల కమీషనర్ ప్రతినిధిగా ప్రభుత్వం అసిస్టెంట్ కమీషనర్ ను నియమించింది. ఇందుకోసమే అసిస్టెంట్ కమీషనర్ తిరుపతిలో వుంటారు. అని ధర్మాదాయశాఖ మంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి చెప్పారు.

ఆమె యింకా యిలా చెప్పారు: గత 10 ఏండ్లలో తిరుపతి దేవస్థానం ఆదాయం రు. 25 లక్షలనుండి రు. 1.4 కోట్లకు పెరిగింది. ఇలాంటి దేవస్థానం సమర్థనీయంగా పనిచేయాలి. ఏడాదికి ఏడాదికి ఎక్కువగా తిరుపతికి వస్తున్న యాత్రికులకు గృహవసతి, రవాణా వగైరాల విషయంలో సౌకర్యాలను పెంచాలి. ఇందుకు ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నది.

అసిస్టెంటు కమీషనర్ లయజాన్ ఆఫీసరుగా పనిచేస్తారు. ఆయనకు సహాయంగా యిద్దరు ఇన్స్పెక్టర్లు, పనిచేస్తారు. ప్రతిరోజు, వేంకటేశ్వరస్వామివారి ఆలయంలోని హుండీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించే పని చూడటము, సక్రాలు తనిఖీ చేయటం, టిక్కెట్లు, అర్చన టిక్కెట్లను తనిఖీ చేయటం, యాత్రికులుచేసే ఫిర్యాదులు విని, అవసరమైనచర్య తీసుకునే సమర్థము ఆ ఫిర్యాదుల విషయాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారికి తెలియజేయడం వరేపని. అసిస్టెంట్ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయాల కమీషనర్‌కువంపే నివేదికల వకళ్ళు, దేవస్థానం కార్యనిర్వహణాధికారికి పంపబడుతవి."

దేవాదాయ ధర్మాదాయాల కమీషనర్ ప్రతిపాదనపై, తిరుపతిలో ధర్మాదాయాల అసిస్టెంట్ కమీషనర్ ఉద్యోగాన్ని ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. "దేవస్థానం సిబ్బందికి సంబంధించిన ఒక అధికారిని తిరుపతిలో ఉంచితేనే దేవస్థానం కార్యకలాపాలపై సమర్థనీయమైన పర్యవేక్షణను సాధించడం సాధ్యమవుతుందని ప్రభుత్వం భావించింది. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, యితర చిన్నదేవాలయాల పరిపాలన నిర్వహణే గాకుండ, బస్సులను, విద్యాలయాలను, కళాశాలలను దేవస్థానం నడుపుతున్నది. సత్రాలు, హాస్టళ్ళు, అనాథ శిశువిక్షణశాలలు, పేదల పోషకగృహాలు వగైరా నిర్వహిస్తున్నది. ఇన్నిటికి సంబంధించిన కార్యకలాపాలపై సమర్థవంతమైన పర్యవేక్షణ అవసరము. స్వామి సందర్శనార్థం ఆలయానికివెళ్ళే యాత్రికులకు సత్రాలు, దేవాలయాలలో సరిగా చూడటం లేదని, హుండీలోని కానుకల లెక్కింపులో చిన్న చిన్నమొత్తాలు దొంగిలించడం జరుగుతున్నదని బస్సుటిక్కెట్ల బ్లాక్‌మార్కెటింగ్ జరుగుచున్నదని, దేవాలయానికి చెందిన సత్రాలు, కుటీరాలలో బసచేసి యాత్రికులనుండి అక్రమమైన బాడుగలను దేవాలయంలో పనిచేసేవాళ్లు తీసుకుంటున్నారని చాలా ఫిర్యాదులున్నాయి. దేవస్థానం ఆదాయం కొద్దికొద్దిగా అపహరించబడుతున్న ఫలితంగానే యీ అక్రమపు పనులు జరుగుతున్నవి. ఈ రోటుపాట్లను, అక్రమాలను అరికట్టి పరిస్థితులను సరిదిద్దవలసిన సమయం వచ్చింది." అని ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొనబడినది.

హుండీలోని కానుకల అపహరణ

హుండీలో భక్తులువేసే కానుకలను ప్రతిదినమూ విజిలెన్స్ ఆఫీసర్, పాల్ వర్చేదార్; బయ్యంగార్ ప్రతినిధి, ఒక యాత్రీకుని సమక్షంలో లెక్కించటం జరుగుతుందని, అయినప్పటికీ రెండేండ్ల క్రితం లెక్కించబడిన కానుకలను హఠాత్తుగా తిరిగి లెక్కించగా మొదటి లెక్కింపు మొత్తానికంటే ఎక్కువ మొత్తము వుండినట్లు తేలిందని తెలిసింది. ఫలితంగా దేవస్థానానికి చెందిన ఇద్దరు సరాబులు నస్పెండ్ చేయబడినట్లు తెలుస్తోంది. హుండీలోని కానుకల దొంగిలించడం, అర్చన టిక్కెట్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మడం, ఒకసారి ఉపయోగించిన అర్చన టికెట్లనే తిరిగి అమ్మడంలాంటి అక్రమాలు అప్పుడప్పుడూ దేవస్థానం అధికారుల దృష్టికి వచ్చాయి. ఇలాంటివి 120 అక్రకాలుదాకా గత 4 ఏండ్లలో విజిలెన్సు ఆఫీసరు కనిపెట్టారు. ఇందుకు 50 మంది ఉద్యోగులు శిక్షించబడినారు. బస్సుల టిక్కెట్లు యివ్వడం విషయమై కూడా ఫిర్యాదులు చేయబడినట్లు తెలుస్తున్నది. ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన గదులలో కూర్చొన్న యాత్రీకులకు ముందుగా బస్సు టిక్కెట్లు యివ్వడంద్వారా యిలాంటి ఫిర్యాదులు రాకుండా చూచేందుకు దేవస్థానం అధికారులు ప్రయత్నించారు. 350 కుటుంబాలకు నివాస వసతి వుండేట్లుగా రు 20 లక్షల ఖర్చుతో తిరుపతిలో ఒక సత్రము, తిరుమలైలో ఒక సత్రము నిర్మించబడినవి. మరో రు 20 లక్షల ఖర్చుతో మరో రెండు సత్రాలు నిర్మించబడుతున్నవి. వచ్చేయాత్రికులు వుండడానికి సత్రాలు చాలవన్నప్పుడు; సత్రాలలో చోటు దొరకని వారికోసం 200 బాడుగ ఇళ్ళు కట్టించబడినవి. తిరుమలైలో యిలాంటివి కనీసము 1000 ఇళ్లు ఉండేట్లు చూడాలని ప్రతిపాదించబడినవి.

దేవస్థానంబోర్డు

దేవస్థానం బోర్డులో (11 మందిసభ్యులు) రాష్ట్ర శాసనసభ్యులు కేటాయించబడిన రెండు స్థానాలు యింకా ఖాళీగానే వున్నాయి. రాష్ట్రప్రభుత్వంవారు తమ ప్రతినిధులను యీ స్థానాలకు నామినేట్ చేయవలసి వున్నది. దేవస్థానంబోర్డు నెలకు ఒక్కసారిమాత్రమే సమావేశమవుతున్నది. (1961-62 లో 8 సార్లు మాత్రమే సమావేశమైనది). బోర్డు సమావేశాలకు సగటున 85 శాతం సభ్యులు మాత్రమే హాజరవుతున్నారు. అది కూడా సమావేశ సమయానికి కొద్దిగంటల ముందువచ్చి, సాధ్యమైనంత త్వరలో తమ తమ గ్రామాలకు వెళ్ళిపోవాలనే ఆతురతతో సమావేశం ఎజెండా అంశాలను పరిశీలిస్తున్నట్లు తోస్తోంది. రెండు రోజులు ముందుగా వచ్చి, దేవస్థానం నిర్వహిస్తున్న సంస్థలను, స్టోర్స్ వగైరాలను తనిఖీచేసి ఏమైనా లోపాలుంటే చూడవలసింగిని దేవస్థానం బోర్డు అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తులను సభ్యులెవ్వరూ పట్టించుకోనట్లు తోస్తోంది. ఫలితంగా తన ముందు వుంచ్చే ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసేయడమాత్రమే దేవస్థానం బోర్డు తయారైంది.

1951 నుండి శ్రీ సి. అన్నారావు తిరుపతి-తిరుమలై దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా వున్నారు. వరుసఘాలో పని చేసేందుకు కార్యనిర్వహణాధికారిని కేంద్ర రిక్రూట్ మెంట్ ప్రభుత్వాలు నామినేట్ చేశాయి. ఇందువల్ల కార్య నిర్వహణాధికారి తరచు తిరుపతి, యితరచోట్లకు పోవలసి వస్తున్నది. ఢిల్లీలో కళాశాలను, రాష్ట్రేతర ప్రాంతాలలో దేవస్థానానికి సంబంధించిన యితర సమాచార కేంద్రాలను నెలకొల్పినందునకూడా కార్య నిర్వహణాధికారి అప్పుడప్పుడు తిరుపతి వదలిపోవలసి వస్తోంది.

దేవస్థానంకుచెందిన లోకల్‌ఫండ్ అకౌంట్స్ అసిస్టెంట్ ఎగ్జామినర్‌పై, అవినీతి, బిల్లులు పంపడంలేదని వగైరా ఫిర్యాదులు చేయబడినవి. ఈ ఫిర్యాదులపై యింకా చర్య తీసుకొనబడలేదు.

సిమెంట్ దొంగతనం

1260 సంచుల సిమెంటును దొంగతనంగా సాగించకపోయిన, తప్పుడు హాజరుపట్టీ తయారు చేసిన ఉదంతం యిటీవల బయటపడింది.

ఈ విషయంలో సివిల్ ఇంజనీర్ తమ పదవికి రాజీనామా చేయగా, దానిని ప్రభుత్వం ఆమోదించింది. ఇందింటులోని అంకెలను అక్రమంగా మార్చి దేవస్థానం నిల్వఉండే 180 సంచుల సిమెంటు తీసుకున్నందుకు దేవస్థానానికి చెందిన ఒక బిల్లింగ్ కంట్రాక్టరుపై యిటీవలే నేరారోపణ జరిగింది.

దేవస్థానానికి చెందినవని చెప్పబడుతున్న ఒక వంపుసెట్టు, ఎలెక్ట్రిక్‌మోటారు తిరుచానూరులో ఒకరిదగ్గర వుండినవట. ఆ ఆస్తిని పోలీసులు అరెస్టుచేసినట్లు, పోలీసులు యీ విషయమై దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్, ఫిబ్రవరి 26: గవర్నరు సౌయంత్రం షింఫర్‌దేవిడిరో ఈద్‌మిలాప్ పుత్సవానికి హాజరయ్యారు.

గవర్నరు వికారాబాద్ పర్యటననుండి తిరిగి వచ్చారు.

జాతీయాదాయం పెరుగుదల

ద్వితీయ ప్రణాళిక కాలం గణాంక వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: జాతీయాదాయం 1961-62 లో (1948-49 ధరల స్థాయినిబట్టి) రు. 13020 కోట్లు, 1960-61 లో రు. 12750 కోట్లు, 1955-56 లో రు. 10480 కోట్లు, వుండినదని కేంద్ర గణాంక సంస్థ విడుదల చేసిన వార్షిక శ్వేతపత్రంలో పేర్కొనబడింది. తలసరి ఆదాయం రు. 293.4; రు.283.7; రు. 267.8, వుండినట్లు కూడా వివరించబడింది.

1960-61 లెక్కలు వివరమయిన ఎద్దరుతులు ఆధారంగా చేసిన అంచనాలు 1961 62 అంచనాలు ప్రాథమికమైనవి. కొద్ది ఆధారాలతో తయారుచేసినట్టివి 1960-61 లో సర్వతో ముఖాభివృద్ధి కనుపించింది. వ్యవసాయ తదితర రంగాలలో కాని 1961-62 లో మొత్తం జాతీయాదాయంలో రు270 కోట్లు పెరుగువంకనుపించింది, అనగా 2.1 శాతం అధికం అన్నమాట. ఇందుకు కారణం వ్యవసాయోత్పత్తిలో 0.6 శాతం తగ్గుదలే. వెనుకట ఏడాదికంటె రు 30 కోట్లు విలువకు వుత్పత్తి తగ్గినది. సాయితే మిగతా అన్ని రంగాలలోను కలిపితే మొత్తం పెరుగుదల రు 300 కోట్లు వున్నది.

1955-56 1960-61 నంట ఉత్పత్తి అంచనాల గణాంకభేదాలు సర్దుబాటు చేసుకున్న పిదపమాస్తే, ద్వితీయ ప్రణాళిక కాలంలో జాతీయాదాయం పెరుగుదల 20.4 శాతం, 8 6 శాతం, సరిపెట్టిన లెక్కలుగా పేర్కొనవచ్చు.

ప్రస్తుత ధరలు బట్టి చెప్పాలంటే 1960-61 లో జరిగిన జాతీయాదాయం రు. 14160 కోట్లు, 1961-62లో రు. 14630 కోట్లు 1955-56 లో రు. 9980 కోట్లు. అలాగే తలసరి ఆదాయం కూడా 1960-61లో రు 326.2 1961-62 లో రు 329,7, 1955-56 లో రు 255.0 వుండినది.

లేఖలు:

బోధనభాషమార్పు -కొన్ని రకాల చిక్కులు

ఆర్యా!

అన్నిరకముల పాఠశాలల్లో బోధనాంశాలను సమానంచేయాలనే ఉద్దేశంతో 8 సంవత్సరాల ప్రాథమికతను 7 సంవత్సరాలకు సవరించినను సమీకృత ప్రాథమిక విద్యాప్రణాళిక 1959—60 నుండి అమలులోకి వచ్చింది.

ఈ ప్రాథమిక ప్రణాళిక ఒక ఉపాధ్యాయుడు ఒక తరగతికి ఒక సంవత్సరకాలంలో బోధించాలనే ఉద్దేశంతో తయారుచేయబడినది. కాని అలాంటి పాఠశాలలు మన రాష్ట్రంలో 10% కంటె యెక్కువ యుండవు. మిగిలిన 90% ఒక ఉపాధ్యాయుడు మూడు తరగతులకు, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఐదవతరగతులకు ఈ ప్రణాళికనే అనుసరించాలి. తరగతికొక ఉపాధ్యాయుడైనా, ఐదవతరగతులకూ ఒకే ఉపాధ్యాయుడైనా ఈ ప్రణాళికనే విధిగా బోధించాలి.

ఇది చాలదన్నట్లు 1962—63 విద్యాసంవత్సరంనుండి అన్ని పాఠశాలల్లోను ఆంగ్లభాషను 3వ తరగతినుండి ప్రారంభించాలని విద్యాసంవత్సరంలో ఆరు నెలలు గడవకపోయిన తరువాత 1962 డిశంబరులో ప్రణాళిక అందింపబడింది.

ద్విముఖపాలన రోజుల్లో 4, 5 తరగతులు ఉన్నత పాఠశాలకు అనుబంధంగా ఉంటూ 4వ తరగతినుండి ఇంగ్లీషు ప్రారంభించేవారు. స్వాతంత్ర్య సముపార్జనానంతరం 1949లో ఆరవతరగతినుండి ఇంగ్లీషు బోధించుచూ 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలకు జతపరచారు.

ఒకనైపు మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి కళాశాలల్లో విద్యాబోధన ప్రాంతీయ భాషల్లో జరగాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకై ఒక ప్రత్యేక కమిటీ సాంకేతిక పదాలను మాతృభాషలోనికి అనువదించుచున్నది కూడా.

ఆంగ్లభాష అంతర్జాతీయ భాషకావచ్చు, శాస్త్ర విజ్ఞానం ఆ భాషద్వారానే త్వరగా తెలుసుకోవచ్చుకూడా. అట్లని తన మాతృభాషలోనే సంపూర్ణ విజ్ఞానం గడింపలేకున్న ప్రాథమిక పాఠశాలలోని 7. 8 సంవత్సరముల వయస్సుగల మూడవతరగతి విద్యార్థులంతట్టి సామర్థ్యములు, మానసిక వికాసములు, మన గ్రామసీమల సాంఘిక ఆర్థిక పరిస్థితులతో నిమిత్తంలేకుండా ఇంకొక నూతన భాషను (ఇంగ్లీషు) బోధించాలనటం మాతృ భాషాభివృద్ధికి తీరని ఆటంకం.

అయినా భాష తెలుసుకున్నంత మాత్రాన శాస్త్రీయ విజ్ఞానమంతా తెలుసుకోగలరనటం పొరబాటు ఇంగ్లీషులో పట్టాపుచ్చుకున్నవారు సైతం వైద్యసంబంధమైన సాంకేతిక పదాలను అర్థంచేసుకోలేక పోవటం మనం చూస్తూనే వున్నాం. కున మాతృభాషలోనే ఉన్న వాస్తు శాస్త్రము, ఆయుర్వేదము మొదలగువాటిని ఎంతమంది చదివి అర్థంచేసుకోగలుగుతున్నారు ? అవసరమైనవారు, శాస్త్రజ్ఞానం తెలసకోవాలనుకున్నవారు ఆ భాషను నేర్చుకోవటం సమంజసం. అంతేగాని ఆంగ్లభాషను విధిగా మూడవ తరగతినుండి ప్రవేశపెట్టినంతమాత్రాన శాస్త్రీయ విజ్ఞానం పెంపొందుతుందని అనుకోవటం పొరబాటు.

గ్రామసీమలలోని పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరి అయిదు తరగతులు పూర్తి చేయక నాలుగైదు తరగతులలో బడి చాలించి పనుల మేతకో పాలాలపనికో పంపుకొన్నవే పూటగడవని పేదరైతుల సంఖ్య మన రాష్ట్రంలో ఎక్కువగాయుంది. ఒకటవ తరగతి హోజరు పట్టీలో 5వ తరవంతుకూడా 4, 5 తరగతులలో ఉండకపోవడం మనం చూస్తూనే ఉన్నాం. 5 తరగతులు క్రమంగా చదువువారు తక్కువ. పై చదువులకు పోవువారి సంఖ్య అధికలోపంతో మరీతక్కువ. గ్రామాలలోని విద్యార్థులలో ఉచ్చారణదోషము లెక్కువ. మాతృభాషలోని ఉచ్చారణ దోషములను తొలగించుటకే వీలుపడని చిన తరగతిలో మరొక ఆంగ్లభాషను బోధించ బూనటం సాహసమంటుంది మాతృభాషాభివృద్ధికే దెబ్బ.

పట్టణ ప్రాంతాలలోను తాలూకా, ముఖ్య కేంద్రాలలోనుతప్ప తక్కిన గ్రామాలలో రెండుమూడు, అయిదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు బోధించవలసి యున్నది. తరగతికొక ఉపాధ్యాయుడున 10% పాఠశాలలను దృష్టిలో యుంచుకొని తయారు చేసిన ప్రణాళికనే ఈ పాఠశాలలా అనుసరించితీరాలి. ఇంతేకాక ఈ పాఠశాలల్లోనూ ఇంగ్లీషును బోధించాలనటం ఆచరణ సాధ్యమా ?

ఇకపోతే మన రాష్ట్రంలోని అనేక పాఠశాలలు (20, 30 సంవత్సరములనుండి నడచుచున్నవికూడా) బోధనోపకరణములు, అవసరమైన పరికరములు నేటికీ నోచుకులేదు. పాఠశాలగృహాలు గాలి వెలుతురులకు ప్రత్యేక ఏర్పాట్లు తమంతకు తామే నిర్వహించుకుంటున్నది.

కేవలం పట్టణప్రాంత బాలబాలికలనూ దత్తత్యవంతులై కాన్వెంటులలో చదువుకుంటున్న పిల్లలనూ దృష్టిలో యుంచుకొని దేశంలోని అన్ని పాఠశాలల్లోను విధిగా మూడవతరగతి నుండి ఇంగ్లీషు నేర్పాలని పట్టుబట్టి పరితాపాన్నాసించటం కేవలం నేం బీరకాయనుండి నేతిని ఆశించటం వంటిది. విద్యావిధానంతో తరచూ జరుగుచున్న ఇలాంటి మార్పులు ఫలితంగా విద్యాస్థాయి పడిపోతున్నదికూడా.

(రాయచోటి(నగర సుబ్బారావు (కార్యదర్శి సమితి ఉపాధ్యాయసంఘం)

* * *

భాషల కలయిక

ఆర్యా!

సుమారు నూరు సంవత్సరములనుండి అధికార భాషగాయున్న ఇంగ్లీషు భాషను తొలగించి దానిస్థానే జాతీయభాష అయిన హిందీని, ఎలాగ ప్రవేశపెట్టేది అనే విషయమునూద భిన్న అభిప్రాయా లున్నాయి. కాని రాష్ట్రాలుకూడా వాటి మాతృభాషను ఉపయోగించుకోవాలని చూస్తున్నాయి. దీనిమూలంగా రాష్ట్రాలు బోధనా భాషను మారుస్తున్నాయి. కాని కాలేజీలో మాత్రము ప్రధానముగా ఇంగ్లీషు భాషే నాడబడుచున్నది. కొంతకాలము—1వ ఫారము నుండి మరికొంతకాలము 4వ ఫారమునుండి బోధనాభాష అయిన ఇంగ్లీషు కాలేజీలో మాత్రమే ఉపయోగించుట మనము చూచుచున్నాము.

ఇంగ్లీషును ఎందుకు మారుస్తున్నారు ? మానవజాతిని వశపోస్తుతికి తీసుకవెళ్ళే సైన్సులో కూడుకొనిన సర్వశాస్త్రాలు ఇంగ్లీషులో యున్నవికదా ! కేవలము భాష మార్పుతో భిన్న భాషంవారు అభివృద్ధి చెందుదురా? ఏ భాషలోయున్నను శాస్త్రము గ్రహించవలసినదేకదా !

మారు సంవత్సరములనుండి, మనలో మిళితమైపోయింది ఇంగ్లీషు. మన దేశములోని న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, మొదలైనవారంతా ఇంగ్లీషు వారిని ఇంగ్లీషులోనే జయించారు. ప్రస్తుతము ఇంగ్లీషు అంతర్జాతీయ భాషగా పరిగణించబడుచున్నది. ఇటువంటి భాషను మనము విసర్జించుట అసమంజసము.

ఇప్పుడుండే విద్యానిధానము విద్య నేర్చుకునే వారికికూడా చాలా కష్టముగా యున్నది. ఒక్కక్క విద్యార్థికులు వారిబిడ్డలను ఇంగ్లీషు కాన్వెంటులకు పంపుకుంటూయుంటే, సమాజ తెలివితేటలు గలిగిన ప్రజ్ఞాన వయస్కులైన ఇతరుల బిడ్డలను మార్కెట్లుగా యున్న తెలుగు హైయస్. ఉ. పంపుకోవలసియున్నది. ఉన్నయుండి, ఇక్కడికా బోధన తెలుగులో ఇంగ్లీషు గ్రామరులో పూర్వముమాదిరిగా ఏరెండు నాండిచెయిట్లోళ్ళ ఒక ఒక్క పెట్టో కొటాప్రశ్నలు రాయ్యన బట్టబోలు స్కూలు హైనలు ప్యాసైపోయి వెళ్ళి ఇంగ్లీషు భాషలో అభిమాన శాస్త్రి చెలుకూయుంటె, గుడ్లు ఒప్పజెప్పి, అర్థమ కాని విద్యార్థులను మనము అనేకమందిని చూడవచ్చు. ఇదేనా విద్య విధానముయొక్క పరిపూర్ణత? విద్యాధికులు అయినవారు స్కూలు హైనలుకు కాలేజీ చదువులకు పోదైనా సమస్యయము కుదురుస్తారా?

ఇంగ్లీషు భాషను ఎందుకు త్రోసివుచ్చాలి? అనేది కూడా ఒక ప్రశ్న.

ఇతర దేశ భాషనా? ఇతర దేశస్థులు రైళ్లను, మోటార్లను, రేడియోలను కనిపెట్టారు. వాటిని మనము ఎందుకు వాడుకుంటున్నాము? మంచి దేనియం దున్నను స్వీకరించుట మన ఆవశ్యకత. ఇంగ్లీషు అంతర్జాతీయ భాషకదా! అంతర్జాతీయ వ్యాదుసూత్రాలను మనము పాటిస్తున్నాము. ప్రస్తుతము అంతర్జాతీయ భాషే మన అధికార భాషగా యున్నది. ఇది మన దేశ గౌరవాన్ని పటిష్టము చేయుచున్నది. ఈ కారణముతోనైనను ఇంగ్లీషుభాషను విడనాడుట దుర్లభము.

తెలుగు హైస్కూళ్లలో చదివిన పిల్లలు, ఇంటియొద్ద! ఇంగ్లీషులో ప్రైవేటు చదవని పిల్లలు కాలేజీలకెళ్లి, 5, 6 పరసెంట్ ప్యాస్ కావటము లేదంటే నమ్మటానికి అవకాశాలున్నాయి. దీనిని గమనించుట దేశగౌరవాన్ని గమనించుటె. విద్యా విధానము తికమకలుగా యున్నది. బోధనాభాష మార్చటమంటే పునాది మట్టితోకట్టి, రాతి కట్టడముపైన కట్టినట్లుగా యున్నది. మన విద్యావిధానము.

కాలేజీలలో శాస్త్రాలన్నీ ఇంగ్లీషులో చెబుతున్నారు. కాలేజీకి కావలసిన వునాదిని స్కూలుపైనలుదాకా ఎందుకు ఓగించరు. ఏ 5, 6 పరసెంటో ప్యాస్ కావటము కాదు మనకు కావలసినది. మాటికి మారు ప్యాస్ కావాలంటే, ఏం చేయాలో చూడాలి. విద్యాధికుల అందరిమీద ఈ బాధ్యతయున్నది.

హైకోర్టు జడ్జీలతో కూడుకొనిన వ్యాదువాదుల సంఘాన్ని ఒకదానిని వేసి, విశ్వ విద్యాలయాం సిండికేటులలో జరపరని, మన విద్యావిధానములమీద పర్యవేక్షణ జరిపించదని మాత్రము, మన విద్యావిధానములోయున్న లోటు సవరించబడదని నా అభిప్రాయము.

(అలవాపాడు) చల్లగుండ్ల సూర్యనారాయణ (సెకండరీగ్రేడ్ టీచర్)

* * *

ఆంధ్ర యూనివర్శిటీ ఎం. ఏ. పరీక్ష

ఆర్యా!

ఆంధ్ర ప్రభుత్వమువారు మనరాష్ట్రంలోని మూడు విశ్వ విద్యాలయాలకు ఒకే విధానవలని రూపొందించటం, దాన్ని ఉపాధ్యక్షుల నియామకంలో మాత్రం అమలు పర్చటం జరిగింది. ఈ సందర్భంలో ప్రభుత్వ దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచిన శ్రీ

తెలంగాణా నిధులనుండి:

పోచంపాడు ప్రాజెక్టుకు కోటి రూపాయలు

ప్రభుత్వం హామీ శ్రీ హయగ్రీవాచారి వెల్లడి:

ప్రధుత్వం [illegible] హెచ్చింపుకు రైతుల ఆందోళన

విద్యుత్ [illegible]

బెంగళూరు, ఫిబ్రవరి 26: పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణపు ఖర్చుకుగాను తెలంగాణా నిధుల నుండి రు 1 కోటికావాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగిందని, ఈ విషయం మళ్ళీ జారుచేసే విషయం పరిశీలనార్థం ప్రాంతీయసంఘంవారికు అభివృద్ధి ప్రణాళికల ఉపసంఘానికి సంపదమైనదని ప్రాంతీయ సంఘవ్యవహారాల శ్రీ టి. హయగ్రీవాచారి చెప్పారు.

"ఆంధ్ర పత్రిక" విలేఖరికితెలిపినట్లు శ్రీ హయగ్రీవాచారి యింకా యిలా చెప్పారు:

"వ్యవసాయోత్పత్తులకు సరసరా పెరిగే విద్యుచ్ఛక్తి రేటును ప్రభుత్వం యిటీవల రు 25 నుండి రు 45 లకు పెంచినందున రైతులలో ఆందోళనకల్గింది. ఇలా సాకార్యాలు లేకుండా వున్నప్పుడు లోగడ నిర్ణయించిన కనీసరేటు రు 25 లకు సమానంగా నైనా విద్యుచ్ఛక్తిని వాడుకోజాలు నప్పుడు యీ కనీస రేటును రు 45 లకు పెంచడము తమకు మరింత భారమనే అభిప్రాయాన్ని కొందరు రైతు ప్రతినిధులు నా దృష్టికి తెచ్చారు.

ఈ హెచ్చింపువల్ల రైతులపై ఎంతటి భారము పడగలదో పరిశీలించి నివేదించవలసందిగా ప్రణాళికా ఉపసంఘాన్ని కోరాను."

"మైనర్ ఇరిగేషన్ పథకాలు కొనసాగింపుకు కేంద్రం మనరాష్ట్రానికి రు 5 కోట్లు మంజూరు చేసింది. అయితే తెలంగాణాజిల్లాలకు అంటూ, యీమొత్తంలో ఒక నిర్దిష్టమైన మొత్తం కేటాయించబడలేదు. రోడ్డురవాణా పథకాలలో తెలంగాణా వాటాధనం రు 2 కోట్లు వుంది. ఈ మొత్తాన్ని తెలంగాణా నిధులలో కలిపి, అభివృద్ధి పనులకు వినియోగించే అవకాశం కల్గించవలసిందిగా ప్రభుత్వాన్నికోరాము. అభివృద్ధి నిధిలో తెలంగాణా వాటా రు 25 లక్షలున్నవి. ఈమొత్తం యిస్తే, బస్సు స్టాండులు, ఉద్యోగుల వసతిగృహాల నిర్మాణానికి వినియోగించగలమని ప్రభుత్వాన్ని కోరాము. హౌసింగ్‌బోర్డువారు వరంగల్‌నగరంలో గృహనిర్మాణానికి పూనుకొంటామంటే కావలసిన భూమిని సేకరణం ఇంకా సమకూరలేదని తెలుస్తున్నది. జిల్లాకలెక్టరుగాని, పురపాలక సంఘంవారుగాని ఇందుకు శ్రద్ధతీసుకొని భూమిని మంజూరుచేసి, హౌసింగ్‌బోర్డువారి సహకారాన్ని వినియోగపరచుకోవచ్చు."

నేపాల్ నుంచి టిబెట్ కాందిశీకులు

సరిహద్దుల్లో అటకాయింపు

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 25 నేపాల్‌నుంచి భారతదేశంలో ప్రవేశించడానికి ఎదుర్కొన్న 2 వేలమంది టిబెట్ కాందిశీకులను భారత్-నేపాల్ సరిహద్దులో యూడుగోజల మంచి భారత సరిహద్దు పోలీసులు అటకాయిస్తున్నారు.

ఈ కాందిశీకులు గోరఖ్‌పూర్ జిల్లాలోని సోనేగుండా, బస్తీజిల్లా లోనికరాజాప్రాంతాలు భారత్ ప్రవేశించాలని చూస్తున్నారు.

చైనా అధీనంలో వున్న భారత యుద్ధ ఖైదీలు

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ విజ్ఞప్తి

జెనీవా, ఫిబ్రవరి 25: చైనా అధీనంలో వున్న భారతీయ యుద్ధ ఖైదీలను చూడనివ్వాలని అంతర్జాతీయ రెడ్ క్రాస్ చైనా ప్రభుత్వానికి మళ్లీ విజ్ఞప్తిచేసింది. సంఘం అధ్యక్షులు ఈనెల ప్రారంభంలో ఒకసారి చైనా ఉపప్రధానికి, కేబుల్‌వార్త పంపారు. కాని చైనా ఉపప్రధాని శ్రీ చెన్-యీ సమాధానమిస్తూ ఖైదీలవల్ల చాలా గౌరవంగా వ్యవహరించగలమని వారి సమక్షలు ఉభయదేశాలు తెలుసుకోవడం మంచిదని తెలిపారు. దౌత్య సంబంధాలున్నా, పెకింగ్‌లోని భారత అధికారులు భారతీయ ఖైదీలను చూడలేకపోయారు. అలాగే న్యూఢిల్లీలోని చైనా అధికారులుకూడా భారతదేశంలో నిర్బంధంలో వుండిన చైనీయులను చూడ వీలులేకపోయింది. అయితే అంతర్జాతీయ రెడ్‌క్రాస్ మాత్రం వెళ్లి చూసి రాగలిగింది.

చైనా అధీనంలో ఇంకా 3319 మంది భారతీయ ఖైదీలున్నట్లు రెడ్‌క్రాస్ ప్రకటనలో నివేదించబడింది.

నెల్లూరు మున్సిపల్ వైస్ ఛేర్మన్

శ్రీ పి వి సుబ్బారెడ్డి ఎన్నిక

నెల్లూరు, ఫిబ్రవరి 26: నెల్లూరు పురపాలకసంఘం ఉపాధ్యక్షులుగా శ్రీ పి. వి. సుబ్బారెడ్డి నిన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పురపాలకసంఘం కార్యాలయంలో నిన్న చేర్మన్ శ్రీ పెదూరు లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో శ్రీ నుంకు వెంగలరాయ శెట్టి, శ్రీ పి. వి. సుబ్బారెడ్డి పేరును ప్రతిపాదించగా శ్రీ ఆర్. వేణుగోపాల్ బలపరిచారు.

పురపాలకసంఘం ఉపాధ్యక్షులుగా వున్న శ్రీ పి. వి. సుబ్బారెడ్డిని అభినందిస్తూ శ్రీ వెంగలరాయ శెట్టి, [illegible] రామయ్య, శ్రీ ఎ. సి. చెంగయ్యగార్లు ఉపన్యసించారు. (స్వ. వి.)

బీహార్‌కు 50 వేల కిలోవాట్లటర్బయిన్

రష్యాలో నిర్మాణం

మాస్కో, ఫిబ్రవరి 25: మాస్కోనగరం వద్ద నిర్మిస్తున్న విద్యుత్ కేంద్రంలో నెలకొల్పడానికిగాను 50 వేల కిలోవాట్ల టర్బయిన్ జెనరేటర్ టర్బైన్ నిర్మాణాలు భారీ యేనాటు టర్బైన్ నిర్మాణాన్ని ప్రకటించి స్థాపించి.

మాస్కోలో రష్యన్లు నిర్మాణ స్థావరాల్లో కెందర భారతదేశంలోకల్గా పెద్ది. ఇంకా పూర్తయితే ఒక్కడి నెలకొల్పడానికి బాటలేస్తున్నట్లు రష్యా తయారుచేసి ఎంచింది. ఇది రెండవది.

పత్తి నూనె ఉపయోగం

పరిశోధనకు అమెరికా సహాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 25: పత్తి నూనె కొత్త ఉపయోగాలనుగురించి పరిశోధనచేసేందుకు భారత శాస్త్రజ్ఞులతో అమెరికా వ్యవసాయశాఖవారు కాంట్రాక్టు ప్రారంభించారు.

ఈ కాంట్రాక్టును పురస్కరించుకొని, పూనాలోని జాతీయ రసాయన కర్మశాలకు అమెరికాప్రభుత్వం 93,246 డాలర్లు ఇస్తుంది.

నాల్గవ ప్రణాళికకు పోలండ్ సహాయం

వార్సా ఆసక్తిపై ఆర్. కె. నెహ్రూ

వార్సా, ఫిబ్రవరి 25: భారతదేశం నాల్గవ ప్రణాళికకు (1966-70) తగిన సహాయాన్ని చేకూర్చడం విషయంలో పోలండ్ ప్రభుత్వం మంచి ఆసక్తిని ఏర్పరుచుకుందని భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు ఇక్కడ వెల్లడిచేశారు.

శ్రీ నెహ్రూ వార్సాలో అధికారులతో మంతనాలు ముగించుకొని నేడు ప్రాగ్‌కు బయలుదేరి వెళ్లారు.

కేరళలో రాకెట్ ప్రాజెక్టు

అమెరికా రష్యాల మద్దతు

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 26: కేరళలో రాకెట్ ప్రాజెక్టు స్థాపనను నిన్న సమితి అంతరిక్ష పరిశోధన ఉపసంఘంలో అమెరికా, రష్యా మొదలైన సరాజ్యాలు బలపరిచాయి.

ఈ ప్రాజెక్టు అంతర్జాతీయ ఖర్చులతో నెలకొల్పబడుతున్నందుకు ఈ రాజ్యాల ప్రతినిధులు తమ సంతోషాన్ని అభివ్యక్తంచేశారు.

బర్మాలో పీపుల్సు బ్యాంకులు

రంగూన్, ఫిబ్రవరి 25: జాతీయం చేయబడిన అన్ని బ్యాంకుల పేర్లను బర్మా ప్రభుత్వం పీపుల్సు బ్యాంకులు మార్చి ఆ పేరులోనే వాటిని తిరిగి ప్రారంభం చేసింది. ఇప్పుడు బ్యాంకులకు సంఖ్యలు ఏర్పాటుచేయబడినాయి.

భారతగ్రంథ విక్రేతలు, ప్రచురణకర్తల ఫెడరేషన్ అధ్యర్యాన హైదరాబాదులో జరిగిన స్టైన్సుగ్రంథాల ప్రదర్శనానికి శ్రీ ఆర్థర్ ఈసెన్‌బర్గ్ (భారతదేశంలో పోర్చుగల్ ప్రతినిధి) ప్రారంభోత్సవం చేశారు. ఈనెల 19-వ తేదీన జరిగిన ఈ ఉత్సవానికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ విదేశాంగ విధానంపై విమర్శ

కొందరు కాంగ్రెస్‌వాదులకు అఖిలభారత కాంగ్రెస్ సంఘం తాఖీదు

త్రివేంద్రం, ఫిబ్రవరి 26: ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని విమర్శించినట్టి, కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకమైన ప్రకటనలు చేసినట్టి 'బాధ్యతగల కాంగ్రెస్‌వాదులను కొందరిని'' అట్లా వారు ఎందుకుచేసింది వివరించవలసిందిగా అఖిలభారత కాంగ్రెస్ సంఘం కోరిందని ఢిల్లీ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశాలకు వెళ్ళివచ్చిన కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్‌నాయర్ వెల్లడిచేశారు.

అయితే ఎవరెవరిని అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఇట్లా కోరిందో ఆయన చెప్పలేదు.

కేరళలో ఎవరినన్నా అట్లా కోరిందా అని అడగ్గా, శ్రీనాయర్ ఆ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారు

"ఈ వ్యవహారంలో కేరళ కాంగ్రెసుకు ఎట్టి సంబంధమూ లేదు. అఖిలభారత కాంగ్రెస్ స్వయంగా ఈ విషయాన్ని గూర్చి విచారించింది. పూనికవహించింది" అని యన చెప్పారు:

కాంగ్రెసు వాదులకు అధిష్ఠానవర్గం తాఖీదు

త్రివేంద్రం, ఫిబ్రవరి 26: ఎం. ఆర్. ఎ. కార్యకలాపాలలో కాంగ్రెస్ వాదు లెవ్వరూ పాల్గొనరాదని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అన్ని రాష్ట్రకాంగ్రెస్ సంఘాలకు ఒక తాఖీదును పంపిందని కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ నేడు పత్రికా విలేఖరులతో మాటాడుతూ వెల్లడిచేశారు.

ఈ తాఖీదును కేరళ కాంగ్రెస్ పాలిస్తుందని ఆయన చెప్పారు.

జపాన్‌లో జరిగిన ఎం. ఆర్. ఏ. సభలకు ముందు ఈ తాఖీదు వచ్చిందా, తర్వాత వచ్చిందా అని అడగ్గా, ఆ సభలు జరుగుతున్నప్పుడు వచ్చిందని శ్రీ నాయర్ తెలియజేశారు.

జీవితం సుఖవంతం అయ్యే మార్గం

ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 26: చదివిన శాస్త్రాలను, పాండిత్యాన్ని వేదాంతాన్ని జీవితములో మనుష్యులు ఆచరణలో పెడితే జగత్తులో వుండే ఇబ్బందులు తగ్గుతాయని, చెప్పేది, చదివింది ఆచరణలో పెట్టనందు వల్లనే జీవితమువచ్చే కష్టనష్టాలన్నీ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీవీరం సంజీవ రెడ్డి నిన్నసాయంత్రము అవతార్ మేహర్ కేంద్ర అధ్యర్యాన భాలాజీ భవన్‌లో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు. రెండేళ్ళ క్రితము తాము పూనాలో శ్రీ మెహర్ బాబాకు దర్శించినప్పుడు వారు ఆదరముతో తమను ఆశీర్వదించారని అప్పటినుంచి వారంటే తమకు భక్తి ప్రపత్తులు కలిగి వారి గోప్పతనము తెలిసిందని అన్నారు. వారు సక్రమంగా మాట్లాడినా మనుష్యుల ప్రవర్తనాన్ని ఏ విధంగా మారుస్తున్నారో అది ప్రశంసనీయమని ఈ ప్రపంచములో అట్టి మహాపురుషులవల్లనే మానవకోటి ఉద్ధరించబడవలసి వున్నదని అన్నారు.

మెహర్‌బాబా శిష్యులు శ్రీ ఆది కె ఇరాని మెహర్‌బాబా మహాపురుషుడని, వారి బోధనలను ఆచరణలో పెట్టాలని బోధించారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య మెహర్‌బాబా మహాత్మ్యమును గూర్చి ప్రసంగించారు. అదితో మంత్రి శ్రీ మెకారంగయ్యస్వామి భక్తులకు స్వాగతము ఇచ్చారు. శ్రీ వై. శ్రీనివాసరావు నందనాలు సమర్పించారు.

5గురు ప్రయాణీకుల జలసమాధి

అలెప్పీ, ఫిబ్రవరి 25: ఇక్కడికి సమీపంలోని వెంబనాడ్ సరస్సులో ప్రయాణం చేస్తున్న ఒకమోటారు పడవ, ఈ ఉదయం తుపానులో చిక్కుకొని తలక్రిందులైనప్పుడు, అందులోని ప్రయాణీకుల్లో అయిదుగురు మునిగిపోయారని జిల్లా రవాణా శాఖోద్యోగులు తెలియజేశారు.

వీరిలో ముగ్గురు స్త్రీలు, యిద్దరు పిల్లలు అయినట్లు తెలుస్తున్నది. ఇంకో ఆరవ వ్యక్తి ఏమైనదీ తెలియటంలేదు.

ఎర్నాకులం, అలెప్పీల మధ్య తిరిగే ఈ మోటారు పడవలో 27 గురు ప్రయాణీకులు అయిదుగురు పడవ సిబ్బంది ఉన్నట్లు — ఈ మిగతా 26 గురిని ఒక నాటుపడవ ఉద్ధరించినట్లు ఈ ఉద్యోగులు చెప్పారు.

పడవ సిబ్బందిని విచారించవలసి ఉంటారు.

ప్రమాదస్థితికి లోనైన గని కార్మికుడు

వైద్యుల శస్త్రచికిత్స సఫలమైన వైనం

రూర్కెలా, ఫిబ్రవరి 21 ఒక అసాధారణమైన గని ప్రమాదంలో ఒక యువకుడు 7 అడుగుల పొడవు, 1 అంగుళం లావుకల పలుగు గుచ్చుకొని తీవ్రంగా గాయపడ్డాడు.

కడ్డీ పక్షస్థంలో కుడివైపునుండి ఇవతలకు వచ్చింది. కడ్డీ ముందునైపున మూడు అడుగులు, వెనకటిభాగ మూడు అడుగులు కనబడుతూ ఉన్నది. కుడ ఊపిరితిత్తి దెబ్బతిన్నది మూడు ఎముకలు విరిగాయి.

ఇస్పాత్ జనరల్ ఆస్పత్రిలో శస్త్రవైద్యులు వారికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిపి పడ్డిన కుడి ఊపిరితిత్తిని బాగుచేశారు. వారు బ్రతికి బైటపడటం విచిత్రమైన విషయమే వైద్యులు అన్నారు.

రక్షణ సామగ్రి

సైనిక ప్రతినిధివర్గం బదులుగా మాస్కోకు ఆర్. కె. నెహ్రూ ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

తూర్పు ఐరోపా రాజ్యాల పర్యటన ముగించుకుని శ్రీ ఆర్. కె. నెహ్రూ లిరిగి మాస్కోకు వెళ్ళి, అక్కడి ఉన్నతాధికారులతో మంతనాలు సాగించవచ్చునని తెలుస్తున్నది.

రష్యానుండి భారత్‌కు మరికొంత రక్షణ సామగ్రిని సంపాదించే అవకాశంపై ఆయన రష్యన్ ఉన్నతాధికారులతో సమాలోచనలు జరుపుతారని భావించ బడుతున్నది.

భారతదేశానికు అవసరమైన యుద్ధతర వస్తువులు మాత్రమేకాక రాకెట్లు, ఆయుధాన పరికరాలపై గూడా ఈ మంతనాలు సాగవచ్చునను కుంటున్నారు.

మాస్కోకు సైనిక ప్రతినిధివర్గాన్ని పంపేబదులు శ్రీ ఆర్. కె. నెహ్రూను రష్యనతో సమాలోచనలకు పంపుతున్నట్టు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు. వివరమైన సంప్రతింపులు తర్వాత జరుగుతాయి.

శ్రీ కృష్ణమేనన్ న్యూఢిల్లీకి వచ్చే విషయం వారు కంబోడియాకు వెళ్లి తిరిగివచ్చేటప్పుడు ఈ నెలాఖరులో ఒకరోజుపాటు దాటవచ్చును. వారు పెకింగ్‌మీదుగాకాని న్యూఢిల్లీమీదుగా కాని కంబోడియా వెళ్లవచ్చును. వారు భారత్‌ను సందర్శించేవారలు ధృవపడనప్పటికీ శ్రీ కృష్ణమేనన్ న్యూఢిల్లీమీదుగా కంబోడియాకు వెళ్ళవచ్చునని లేక తిరుగు ప్రయాణంలో న్యూఢిల్లీని సందర్శించవచ్చునని తెలుస్తున్నది.

మాస్కోను రెండవసారి సందర్శించినప్పుడు ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ శ్రీ కృష్ణమేనన్ భారత పర్యటనాసంకల్పాలను గురించి చర్చించవచ్చును.

శ్రీ నెహ్రూ రేపు మాస్కోలో దిగవచ్చునని తెలియవస్తున్నది. —వాసన్.

మిగ్ ఫ్యాక్టరీ

రష్యన్ నిపుణుల సలహా అందగానే పని మొదలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 రష్యా సహాయంతో "మిగ్" విమానాల తయారీకి సంబంధించిన వివరాలు రచించే బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోక్‌సభలో శ్రీ ఆర్. యస్. తివారీకి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కొద్ది మిగ్ విమానాలతోపాటు, కొందరు సాంకేతిక నిబ్బందికూడా రష్యను చేస్తారని వెల్లడించారు. రష్యన్ నిపుణుల సహాయం ఎదురయినా, ఇప్పుడే, కర్మాగారాల స్థాపనకు సంబంధించిన పని ప్రారంభం కాగలదని చెప్పారు.

మిగ్‌ల ఉత్పత్తికే గాక ఇతరత్రా కూడా రష్యా మనరక్షణ అవసరాలకు సహాయపడగలదా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ అట్టి సమాచారం వెల్లడించడం శ్రేయస్కరం కాదన్నారు.

తేయాకు ఎగుమతులు

కొచ్చిన్, ఫిబ్రవరి 26: 1962 లో 1961 కన్నా 70 లక్షల కిలోగ్రాములు తేయాకు అధికంగా ఎగుమతి అయింది.

రాజధాని వార్తలు

రాజధానిలో స్వర్ణకారుల నిరాహారదీక్ష

సువర్ణ నియంత్రణపట్ల నిరసన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25: హైదరాబాద్‌లో వివిధప్రాంతాలకు చెందిన 250 పైచిలుకు స్వర్ణకారులు స్వర్ణనియంత్రణ నిబంధనల అమలుపట్ల అసమ్మతిగా 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

సభాయంచేయుటలో ప్రభుత్వ నిస్పృహయత దృష్ట్యా బంగారంపనిచేసేవారి స్థితిని ప్రజలకు తెలియబర్చే నిమిత్తం ఈ దీక్షకు పూనుకున్నారు.

బేగంబజార్, నరసింహస్వామి దేవాలయంలో భజనలు, ప్రార్థనలతో నిరాహారదీక్ష ప్రారంభమైంది. దీక్షాపరులను చూచేందుకు శ్రీమంతి మాతరం రామచంద్రరావు, ఇంకా అనేకమంది శాసనసభా సభ్యులు దేవాలయానికి వచ్చారు. నిరాహారదీక్ష రేపు ఉదయం 6 గంటలకు విరమించబడుతుందని నిరాహారదీక్షాపరుల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రాజధానిలో రంజాన్ పండుగ

హైదరాబాద్, ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్‌రాజధాని హైదరాబాద్‌లో రంజాన్ పండుగ అల్లాపై పూర్వాహ్నంతో జరిగింది.

నూతనవస్త్రాలు ధరించి ముస్లిములు వేల సంఖ్యలో మసీదులకు, ఇతర ప్రదేశాలకు వెళ్ళారు.

మీర్ ఆలం ఇద్గాహ్‌లో ప్రార్థనలు జరిగాయి.

నైజాం, వారికుటుంబీకులు హాజరయియారో ప్రార్థనలు సలిపారు.

ఇద్గాహ్‌దగ్గర జనాన్ని నర్దుబాటు చేయుటకు పోలీసులు మంచి ఏర్పాట్లుచేశారు.

* * *

హైదరాబాద్, ఫిబ్రవరి 26: కర్నూలు జిల్లా, దోనాలూకా కొండపేటగ్రామంలో 21 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 7 ఏళ్ళ బాలుడు మరణించినట్లు నిన్న ఇక్కడి అందిన వార్త మూలముద్వారా తెలిసింది.

మదరాసు వార్తలు

రాష్ట్రాల్లో త్రిభాషా పథకం అమలు

మద్రాస్, ఫిబ్రవరి 26

రాష్ట్రాలలో త్రిభాషా పథకము అమలుగూర్చి పరిశీలించడానికి ఇటీవల విద్యామంత్రులు సమావేశములో నిర్ణయించిన ఉపసంఘం ఏప్రిల్ 15 వ తేదీలో సమావేశమవుతుంది. ఆ ఉపసంఘంలో సభ్యులైన శ్రీ భక్తవత్సలం సమావేశమునకు హాజరవుతారు.

కార్పొరేషన్ కేంద్ర సంఘం

మద్రాసు, ఫిబ్రవరి 25: శ్రీ ఇనాయతుల్లా పిళ్లై (కాంగ్రెసు) గూడవ సర్కిల్ నుండి మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ కేంద్ర సంఘం సభ్యులుగా ఎన్నికైనారు. ఇంతవరకు ఆరు సర్కిల్ సంఘాలు కేంద్ర సంఘమునకు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

దొంగతనం

మద్రాసు, ఫిబ్రవరి 26 వన్నియతేవన్ పేట, ఎల్డామ్స్‌రోడ్‌లోని బాలసుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ఆదివారంరాత్రి ఎవరో ప్రవేశించి దేవతాభరణాలను, హుండీలో డబ్బును దొంగిలించారు. ఉత్సవ విగ్రహపు తొడుగు, అమ్మవారి కర్ణభూషణము వెండి వాస్తాలు, పావాలు పోయాయి. పోలీసుదర్యాప్తు జరుగుతోంది

ఇటలీ చిత్రకళా ప్రదర్శనము

మద్రాసు, ఫిబ్రవరి 26: భారతప్రభుత్వ ఆహ్వానము పై స్థానిక యూనివర్శిటీ పరిషత్ హాలులో ఏర్పాటుచేయబడిన ఇటలీ చిత్రకళా ప్రదర్శనకు మద్రాసు పర్యాటకమంత్రి శ్రీ ఎ. పక్తవత్సలం నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు. భారత సాంస్కృతిక సంబంధాల సంఘం సాంఘీయ ప్రతినిధి శ్రీ డి. డి. కపూర్ మంత్రికి, అతిథులకు స్వాగతం చెప్పారు. ఇటలీ రాయబారి కార్యాలయం తాత్కాలిక సాంస్కృతిక వ్యవహారాల సలహాదారు డా॥ ఇ. హార్బర్ట్ రాస్, ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయవలసిందిగా మంత్రిని కోరారు.

ఈ ప్రదర్శనలో ఇటలీ చిత్రకారులు రచించిన 71 తైలవర్ణ చిత్రపటాల ప్రదర్శన చిత్రపటాలు, భారత్, చైనా, నేపాల్, టిబెట్‌లకు సంబంధించిన సంస్కృతిపై ఇటలీ మంత్రులు వ్రాసిన పుస్తకాలు, తక్కువమాటలు ఉంచబడినవి. ఇటలీ చిత్రకళా ప్రదర్శనము బెంగుళూరు, కలకత్తాలలో ఏర్పాటు చేయబడినదనీ ఇక్కడ ముగిసినతరువాత ఢిల్లీ వేదికంగా ఏర్పాటు చేయబడుతుందని ఇటలీ రాయబారి శ్రీ ఎ. మాంటరోలా చెప్పారు. ఇటలీరాయబారి కుమారుడు రచించి, చిత్రపటాల మూలాలు సైజుమబట్టి రు 20 మొదలు 60 వరకు అమ్మబడుతాయని తెలిపారు. డా॥ ఇ. హార్బర్ట్ రాస్ చెప్పారు. ఈ చిత్రకళా ప్రదర్శన మార్చి 4 వ తేదీవరకు ప్రతిరోజు ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 1 గంటవరకు, సాయంత్రం 4 గం॥ నుండి 8 గంటవరకు వుంటుంది.

శ్రీ అల్లూరి ఆరోగ్యం

నెల్లూరు, ఫిబ్రవరి 24 స్థానిక క్రిస్టియన్ ఆసుపత్రిలో వైద్య పరీక్ష నిమిత్తం చేరిన శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారిని మరికొన్ని రోజులపాటు ఇక్కడే వుండమని వైద్యులు సలహా చెప్పారు.

కావలెను

S. S. L.C. appeared or equilent విద్యార్థులు విద్యార్థులకు కావలెను. 120 మొదలు 225 వరకు జీతములు గల టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను ట్రెయినింగ్ ఇవ్వబడును. వివరములకు 50 న. పై. ఎం. ఓ. పంపవలెను.

Principal, U. T. T. College, Arundelpet, Guntur-2.

ఉచితం!

"కాశ్మీర్ బ్యూటీ" 6 గజాల చేనేత చీరజరుకు. 8/- లకు పొందండి. రెండుచీరలు రు. 14/- మూడు చీరలుకు. 21/- పోస్టేజిగంపోస్టేజి ఉచితం. 3 చీరలు కొనువారికి క్రొత్త సంచి ఫ్రీ, ఒకజాకెట్టుకు ఉచితంగాయిస్తాము.

Kashmir Stores, (APM) Jama Masjid, Delhi-6.

Precious Metals Plating Processes to meet every requirement

for
★ ELECTRONICS INDUSTRY
★ NUCLEAR ENERGY INDUSTRY
★ DECORATIVE FIELD

★ GOLD and GOLD ALLOYS
★ SILVER ★ RHODIUM
★ PLATINUM ★ PALLADIUM

In collaboration with

Sel-Rex S.A. of Panama
Sel-Rex Corporation of U.S.A.
Electroplating Engineers S.A. of Geneva

Processes, chemicals, compositions & plant
Available from

RONUK INDUSTRIES LTD.,
11A, ఒర్లి సిఫేస్, బొంబాయి-18
తంతి: RONUKIND ఫోన్: 63550

31 మార్చి 1963

లేపికి మీ జీవితభీమా పట్టాలు పూర్తి చేసినచో 1963 మార్చి 31 వ తేదీ కాలాంతమునకు నాల్గవ సదింపు ద్వారా వెల్లడి కాబడిన లాభాలలో పాల్గొనగలవు.

పూర్తి భీమా మొత్తమునకు 1963 మార్చి 31 వ తేదీన అమలులో వున్న లాభాలతో గల పట్టాలన్నీ నాల్గవసదింపుద్వారా వెల్లడికాబడిన లాభములో భాగమునకు అర్హత కలిగియుండును. 1963 మార్చి 31వ తేదీకి జీవిత భీమా ప్రతిపాదనలు ఏవయితే అన్ని నిధముల పూర్తి అయి పాలసీలుగా పరిగణింపబడుతాయో అవిమాత్రమే బోనసు పొందుటకు అర్హత కలిగియుండును.

మీరు జీవిత భీమా చేయుగోరుతారని మాకు పూర్తి విశ్వాసము తన్నది. ఇప్పుడే జీవిత భీమా చేయుమని మా సలహా. మీరు జీవిత భీమా ప్రతిపాదనలు పంపడం ఆలస్యమైతే, అవి ఆ తేదీలోగా పూర్తి కావు. బోనసు పొందే అవకాశం మీకు తప్పిపోవచ్చు. అందుచేత యిప్పుడే మీ ఏజెంటును కలుసుకొని. మీరు పంపే ప్రతిపాదనలు ఆ తేదీలోగా అన్నివిధముల పూర్తి అయేలాగున చూడండి. తద్వారా మీ పాలసీలను పెయిడ్-చేయబడిన పట్టాలుగాని లేదా 1963 మార్చి 31వ తేదీనాటి అంతకుముందుగాని లగిపోయిన పట్టాలుగాని బోనసు నిధులను అర్హత పొందవలెను.

యిప్పుడే లాభాలలోగల పట్టాలను కొని ఆఖరు తేదీన రద్దీ తగ్గించండి.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

ASP/LIC-SP-39

లడక్ బౌద్ధమోనాస్టరీలోనికి న్యూఢిల్లీలో నిర్మించిన లడక్ బౌద్ధవిహారానికి ఈనెల 24-వ తేదీన ప్రారంభోత్సవం చేసడానికి వచ్చిన ప్రధాని నెహ్రూకు లడక్ లామాలఅధిపతి, కాశ్మీర్ వ్యవహారాలమంత్రి శ్రీ కుషక్ బకులా స్వాగతంచెప్పారు.

అమూల్ వెన్న అంటే శ్రేష్ఠమైన వెన్న

వారు మీకు కృతజ్ఞులు

వారు బడి నుంచి ఇళ్లకు తమ లొట్టె మరియు 'అమూల్' వెన్న కోసం పరుగిడుదురు. ఎందుకనగా సువర్ణ పాటియైన 'అమూల్' వెన్నయొక్క తాజా సువాసన, మీగడవంటి రుచి వారికెంతో ప్రీతి. 'అమూల్' వెన్న శుద్ధమైన, తాజా మీగడ నుంచియే తయారైనది మరియు క్రిమి నిరోధకమైన పరిశుద్ధత కోసం జాగ్రత్తగా శోధించ బడినది.

అమూల్ కొనుట ఉత్తమం

కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్' యూనియన్ లిమిటెడ్, ఆనంద్

FSKMP-12/62 TEL

వచ్చే సంవత్సరము ఇంటి కప్పు పెంకులతో నిర్మించబడునా ?

బహుశా ! మంచి వ్యవసాయదారుడు ముందువచ్చు పరిస్థితులు తొగుందులకై పని చేయును. తన భూమిని సాధ్యమైనంత వరకు సద్వినియోగ పరచుకొంటాడు. అతడు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నమ్మకమున్నవారు. అతడు మంచి విత్తనములను వాడతాడు—మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు. రేలీస్ వారిచే తయారు చేయబడినవి, వాడతాడు. రేలీస్ "టెట్టు బ్రాండ్" ఎరువులు ఎంతో నమ్మకమైనవి, ఎంతో నుంబముగా దొరకును. ఎల్లప్పుడు రేలీస్ వారి ప్రతినిధి సహాయ పడుటకు సిద్ధముగా నున్నాడు !



RALLIS
TREE BRAND
FERTILIZERS

రేలీస్ ఇండియా లిమిటెడ్
భారతదేశ మంతటా

RFY-45 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad : 5703.

'లోకమాన్య' తొలి ఎలెక్ట్రిక్ రైలు ఇంజను

బొంబాయి, ఫిబ్రవరి 25: చిత్తరంజన్ రైలింజన్ ఫ్యాక్టరీ నిర్మించిన తొలి ఎలక్ట్రిక్ రైలింజన్ "లోకమాన్య"ను నేడిచ్చట విక్టోరియా టెర్మినస్‌లో కేంద్ర రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రతన్ లాల్ లాంఛనపూర్వకంగా ప్రారంభోత్సవం జరిపారు.

నేటి సాయంత్రం 5-10 గంటలకు ఇచటినుండి పూనారు బయలుదేరి వెళ్ళిన 'డక్కన్ క్వీన్' 'లోకమాన్య'చే నడుపబడుతున్న తొలి రైలు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: 50 వేల రూపాయలు పోగొట్టిన రెండు ధరవతులను చూపించిన మీదట రవ్వన్ నాయికుడు తారసింగ్‌ను నేడు ఢిల్లీ సెంట్రల్ జైలునుండి విడుదల చేశారు.

పంటల ధరల స్థిరీకరణకు సరైన విక్రయ వసతులు

ఆసియా దూరప్రాచ్యమండలి సభలో ఆహారమంత్రి శ్రీపాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: సరియైన నీటి సౌకర్యాలు కలిగించటంద్వారా పంటల ధరలు స్థిరీకరించడమే ఆసియాదేశాల ఆర్థికాభివృద్ధి కృషిలో ప్రధానాంగంగా వున్నదని ఆహార వ్యవసాయమంత్రి ఎస్. కె. పాటిల్ అన్నారు.

ప్రపంచ ఆహారవ్యవస్థ, ఆసియాదూర ప్రాచ్య ఆర్థికమండలి సమష్టి ఆధ్వర్యాన పంటలధరలకు సంబంధించిన విధానాల అమలునుగురించి చర్చించేందుకు ఒకసమావేశం ఏర్పాటు అయింది. శ్రీ పాటిల్ నేడు దానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఇంకా ఇట్లా అన్నారు: ధాన్యంధరలు ఎంతో కొంత నిలకడగావుంటే అధికోత్పత్తి సాధించటానికి రైతులకు ప్రోత్సాహం కలుగుతుంది. ఈ ప్రాంతంలో ప్రజల జీవనప్రమాణాలను వృద్ధి చేయటమంటే వ్యవసాయాన్ని వృద్ధి చేయటమే. అతివృష్టి అనావృష్టి పరిస్థితులు, ఉత్పత్తిలో వ్యత్యాసాలూ మొదలైనవి దీనికి ప్రతిబంధకం అవుతున్నాయి. ఇటువంటివి పాశ్చాత్యదేశాలలో కూడా అసాధారణమేమీకాదు. కానైతే, అక్కడ విపణిసౌకర్యాలు వారికి చెప్పుకోదగినవున్నాయి.

రాష్ట్రోద్యోగుల వయఃపరిమితి

జైపూర్, ఫిబ్రవరి 25: రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పదవీవిరమణ వయస్సును 55 నుంచి 58 కి పెంచడానికి రాజస్థాన్ ప్రభుత్వం నిశ్చయించినట్లు గవర్నర్ డా॥ సంపూర్ణానంద్ శాసనసభ సమష్టి సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వం ఒక్కపాక్కను మంత్రి తనచేతుల్లో పుంచుకుంది. 55 నిండిన ఉద్యోగులను పదవినుంచి 3 నెలల నోటీసుఇచ్చి ప్రభుత్వం విరమింపచేయవచ్చు. అతడు ఉద్యోగానికి అనర్హుడని లేదన కేసులో మాత్రమే ప్రభుత్వం ఇట్లా చేస్తుందని గవర్నర్ తమ ప్రసంగంలో వివరించారు.

చిన్న మొత్తాల పొదుపులో జీవితభీమా పథకం

పథకం రూపొందించాలని మంత్రి శ్రీ నరసింహారావు సూచన

కరీంనగర్, ఫిబ్రవరి 26: చిన్నమొత్తాలు పొదుపుచేసుకునేవారు కూడా జీవితభీమాప్రయోజనాలు పొందేట్లుగా, విజీతభీమాతో చిన్న మొత్తాల పొదుపుకు సంబంధముండేటు గా ఒక పథకాన్ని రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ న్యాయ, సమాచారశాఖలమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సూచించారు.

మొన్నరాత్రి హుజూరాబాద్‌లో జరిగిన విజయోత్సవసభలో మాట్లాడుతూ, ఎక్కువ మంది ప్రజలకు ఉపయోగపడేట్లుగా జాతీయ కార్యక్రమంగా జీవిత భీమాసంస్థ కార్యకలాపాలను దేశవ్యాప్తంగా విస్తరింపజేయడం అంతైనా అవసరమని మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నొక్కివక్కాణించారు. ఆయన యింకా యిలా అన్నారు: జీవితభీమాసంస్థ విజయవంతంగా పనిచేస్తుండటము, గొప్ప విజయాలను సాధించడం జాతీయం చేయబడిన సంస్థలసామర్థ్యానికి నిదర్శనం. రైతు పండించేపంటకు తగిన ధరలు వుండేట్లు చూచేందుకుగాను, ప్రయోగాత్మకంగా పైరు భీమా, మార్కెటింగ్‌పై భీమాలాంటి పథకాలను అమలుజరపాలి.

దేశరక్షణనిధికి కరీంనగర్ జిల్లాలో విరాళాలు దు 18 లక్షలకు పైగావచ్చాయి' ఇంకా ప్రజలు విరాళాలు యిస్తూనేవున్నారు."

జీవితభీమాసంస్థ డివిజనల్ మేనేజర్ (హైదరాబాద్) శ్రీ బి. రాము మాట్లాడుతూ దేశంలో భీమాచేసినవారిలో 45శాతం మంది గ్రామీణప్రాంతాలవారని, జీవితభీమా కార్యకలాపాలను ఏజెంట్లద్వారా వ్యాప్తిచేయవలసివున్నదని అన్నారు.

1962 అక్టోబర్, నవంబర్ మాసాం (పాటీకాలం)లో ఎక్కువమంది పాలసీదార్లను చేర్చింది, అందరికంటే ఎక్కువ వ్యాపారం చూపించినందుకు ఏజెంట్ శ్రీ నరసింహారాజుకు మంత్రి శ్రీ నరసింహారావు బంగారు పతకాన్ని బహూకరించారు. శ్రీ పి. చంద్రయ్య అనే మరొకరికి గూడా బంగారుపతకం బహూకరించబడినది. వీరిరువురుతమకుబహూకరించబడిన సువర్ణపతకాలను దేశరక్షణనిధికి సమర్పించారు. 1959, 60.61 సంవత్సరాలలో ఎక్కువ వ్యాపారం చూపినందుకు వరుసగా శ్రీయుతులు జగన్మోహనరెడ్డి వీరారెడ్డి, చంద్రయ్యగార్లకు వెండికప్పులు బహూకరించబడినవి. పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి శ్రీ బి. జగన్నాథనాయుడు మంత్రికి తదితర సదస్యులకు స్వాగతంచెప్పారు. శ్రీ వై. శ్రీనివాసప్రసాద్ వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

అమెరికాలో ఆర్థిక మాంద్య ప్రమాదం

కెనెడీ హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 25, అమెరికాలో ఆర్థికమాంద్య ప్రమాదం కలుగనివ్వరాదని అధ్యక్షులు శ్రీ కెనెడీ నేడు అమెరికన్ బ్యాంకర్లసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఒక హెచ్చరిక చేశారు.

"ఈ ప్రమాదం దృష్ట్యా ప్రభుత్వం తన పన్నుల సంస్కరణ కార్యక్రమానికి ఆమోదం ఖచ్చితంగా లభించినదనుకుంటాను, సూక్ష్మమైన పన్నుకోతను మంజూరుచేయాలని; కాంగ్రెసును కోరగలను. నా ప్రభుత్వపన్ను సంస్కరణలకు ఆమోదం సాధించలేకపోతే, ఆ పథకమే తిరిగి రచించబడుతుంది. ఈ ఏడాది క్రొత్త పన్నుల శాసనాన్ని ఆమోదించడం ఒక ముఖ్యమయిన శేషం కాగలదు. ఈ ఏడాది ఆర్థికమాంద్యం వస్తుందని కాదు నేను చెప్పడం. కాని పత్రికికి తట్టుకుని అమెరికా ఆర్థికవ్యవస్థను నిలుపుకోగలగడం చాలా ముఖ్యం" అని వివరించారు.

కిరసనాయిలు

కేంద్రమంత్రి సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: దేశంలో కిరసనాయిలు పరిస్థితి ఇప్పుడు కొంచెం మెరుగ్గా వున్నదని, అయినా దాని వాడకం ప్రజలుతగ్గించుకొనడంవల్ల విదేశీద్రవ్యం ఖర్చు కలిసివస్తుందని కేంద్రగనుల, ఇంధనం మంత్రి శ్రీ కె.డి. మాలవీయ ఆకాశవాణిలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

దేశంలో ప్రస్తుతం కిరసనాయిలు పూర్వం కన్నా అధికంగా ఉత్పత్తి జరుపుతున్నా, కొంతకు కొంత తెప్పించుకోవలసే వున్నదని, అందువల్లనే దాని వాడకం కొంత తగ్గించుకొనడం అవసరమని ఆయన అన్నారు.

థాణాలో విద్యుత్

బొంబాయి, ఫిబ్రవరి 25: థాణాలో విద్యుత్ కార్మికులకు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య తమకు న్యాయం చేకూర్చవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50న.పై. 1రూ॥లేక 2 రూ॥ వాయిదాలు ప్రతిరోజూ, రెండు నెలల్లోతీరు చెల్లింపు పద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.

డిపిరి తిరగనీయక బాధించే పొడి
దగ్గుకు
త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి
Alembic గ్లైకోడిన్
టెక్స్ వసాకా

GTV-733B



మీ విలువైన వస్తువులను భద్రపరచుకొనుటలో ఇంక కష్టము లేదు

మీ గృహము ప్రమాదవశముగా నటువంటి సురక్షితమైనదిగాకపోవచ్చును. అది బహుశా విలువైన నగలను ముఖ్యమైన పత్రములను దాచుకొనదగిన స్థలముగాకపోవచ్చును. మీ విలువైన వస్తువులను, దొంగతనము అగ్నిప్రమాదము తదితర విపత్కరమూలకంగా గోల్పోవునట్టి ప్రమాదవశముగానేం? స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క స్థానిక హెడ్ ఆఫీసులున్ను, బ్రాంచీలున్ను మీ స్వంత వస్తువులను సరసమైన కొద్ది ఛార్జీలతో భద్రపరచేనిమిత్తం సౌకర్యనదుపాయములను సమకూర్చియున్నవి.

స్థానిక హెడ్ ఆఫీసులయందును, అనేక ముఖ్య బ్రాంచీలయందును వివిధ సైజుల లాకర్‌లను అద్దెకు తీసుకొనే వసతులుకూడా లభించుచున్నవి.

మీ విలువైన వస్తువులను స్టేట్ బ్యాంక్ బార్యతకు వొప్పగించుటవల్ల వాటి భద్రతనుగురించిన చింతను మీయంతట మీరే తొలగించుకొన్న వారగుదురు

ఇంకా యితర వివరములకోసం మీ సమీప బ్రాంచీ ఏజెంటును దయచేసి కలుసుకోండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత దేశపు ప్రముఖ బ్యాంక్

SISTA'S-SB-10 TEL

మార్చినెలలో విడుదల!